## పన్నుల ఎగవేతపై సీరియస్

**రెవన్ పోర్టల్ అభివృద్ధికి నిర్ణయం**

**హైదరాబాద్‌ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** పన్నుల ఎగవేతను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సీఎస్ నేతృత్వంలో రెవెన్యూశాఖ విభాగాల కార్యదర్శులతో అధ్యయన కమిటీని నియమించింది. ఆదాయం తెచ్చే శాఖలన్నింటినీ కలిపి 'రెవన్' పోర్టల్ అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

మిగతా1 2లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 07 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 30 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , చైత్ర మాసము , తిథి: త్రయోదశి - 06:58:20 వరకు నక్షత్రంపూర్వఫల్గుణి - 15:21:17 వరకు కరణంతైతిల - 06:58:20 వరకు, గర - 19:00:31 వరకు పక్షంశుక్ల యోగంగణ్డ - 15:40:18 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## ఓటర్ జాబితా అప్‌డేట్‌కు గడువు

**సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** పశ్చిమ బెంగాల్ ఓటరు లిస్ట్ అప్‌డేట్‌కు సుప్రీం కోర్టు ఒకరోజు గడువు విధించింది. రాష్ట్రంలో నిర్వహించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను పునఃపరిశీలించాలని

మిగతా 2లో..

## జూన్ 2 లోపల అదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు

# శిలాఫలకం



- ఆదిగాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా
- తుమ్మడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన
- త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు
- పర్యాటకంగా, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి కీలక వ్యాఖ్యలు
- జిల్లా అభివృద్ధిని విస్మరించిన గత పాలకులు
- పిప్రిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ
- చేసిందని ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు
- ఈ యేడాది ఆకుపచ్చ రంగులో సారె అందిస్తాం
- పిప్పి సభలో ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటన

- అదిలాబాద్ జిల్లాను పారిశ్రా మిక ప్రాంతంగా మారుస్తాం
- తుమ్మిడిహట్టి దగ్గర చేవెళ్ల ప్రాణహిత మళ్లీ ప్రారంభిస్తాం
- ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీరు ఇచ్చి తీరుతాం
- మేము పాలకులం కాదు.. మీ సేవకులం
- రాష్ట్ర అభివృద్ధి అదిలాబాద్ ద్వారానే ప్రపంచానికి చూపుతాం
- పిప్పిరి గ్రామ బహిరంగ సభలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి

**అదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** తెలంగాణ అభివృద్ధినీ అది లాబాద్ ద్వారానే ప్రపంచానికి చూపుతామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చే శారు. అదిలాబాద్ జిల్లాను పారిశ్రామిక ప్రాంతంగా మారు స్తామనీ, భూ సేకరణ ప్రక్రియ వేగంగా సాగుతున్నదని, ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలు క ల్పిస్తామని పేర్కొన్నారు. పీ పుల్స్ మార్స్ పాద యాత్ర చే పట్టి మూడేళ్లు పూర్తి చేసుకు న్న నేపథ్యంలో సోమవారం బోథ్ నియోజక వర్గం బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో నిర్వహించిన ప్రగతి ప్రణాళిక ప్రజా పాలనా బహి రంగ సభకు ముఖ్య అతిథిగా పాల్గొని సీఎం ప్రసంగించారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలన బాధ్యతా రహిత్యాంగా కొన సాగిందని, విద్యా, వైద్యం ఆ దిలాబాద్ జిల్లా ప్రాంతానికి ఇ ప్పటికీ అందలేదని, గత పా లకుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంతం పూర్తిగా వెనుక బడి పోయింద ని అన్నారు. అదిలాబాద్ లో అపారమైన ఖనిజ సంపద ఉందని, పోరాట యోధుడు కొమురం భీం ఈ ప్రాంత బిడ్డే నని, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కోట్లాడిన చరిత్ర ఈ గడ్డదని అన్నారు. అదే స్ఫూర్తి తో గత మూడేళ్ల క్రితం అప్పటి సిఎల్పీ నేత భట్టి విక్ర మార్క పిప్పిరి గ్రామం నుంచి ప్రారంబించి 1400 కి.మీ. పీ పుల్స్ మార్స్

మిగతా 12లో..

## హామీలను అమలు చేసిన ఘనత మాది

పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీలకు కార్యరూపం

మాకు వ్యక్తిగత ఎజెండా లేదన్న భట్టి విక్రమార్క



**ఆదిలాబాద్,ఏప్రిల్6(ప్రజాజ్యోతి):** అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో

మిగతా 2లో..

## బాసర జ్ఞానసరస్వతి ఆలయ విస్తరణ

- 225 కోట్లతో అధునాతనంగా పునర్నిర్మాణం
- ఆధునీకరణ పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన
- ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ
- మనవడికి అక్షరాభ్యాసం చేయించిన సీఎం




**నిర్మల్,ఏప్రిల్6(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేసిన

మిగతా 2లో..

# ముగింపు పలికేనా?

- యుద్ధం ముగించే దిశగా చర్యలు
- 45రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన
- అంతర్జాతీయ మీడియాలో కథనాలు
- ఇరాన్‌కు మరో గట్టి ఎదురుదెబ్బ
- ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మృతి
- అమెరికా రెస్క్యూ ఆపరేషన్ సాహసోపేతం
- ట్రంప్‌కు ప్రధాని నెతన్యాహు ప్రశంసలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరదించే కాల్పుల విరమణ ప్రతిపాదనలను యూఎస్, ఇరాన్ పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాలు 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేలా



ముసాయిదా ప్లాన్‌ను మధ్యవర్తులు సిద్ధం చేసినట్లు మీడియా సంస్థ యాక్సియోస్ తెలిపింది. రెండు దశల్లో ఈ ప్లాన్‌ను అమలు చేసేలా ప్రణాళికలు రెడీ అయినట్లు పేర్కొంది. ఇరు దేశాల మధ్య రాజీ కుదిర్చేందుకు పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియే, గల్ఫ్ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, యూఎస్ ప్రత్యేక

మిగతా 12లో..



## పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం

**భారత ప్రభుత్వం కీలక నిర్ణయం**

**థార్ ఎడారిలో ముడిచమురు ఉత్పత్తి పెంపు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** అమెరికా-ఇరాన్ యుద్ధ సమయం వల్ల చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలు పెట్రోల్, డీజిల్ కోసం అల్లాడుతున్నాయి. మన దేశంపై పెద్దగా ప్రభావం లేకున్నా, దీర్ఘకాలం ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం భారత్ కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఈ నేపథ్యంలోనే భారత్ తన 'థార్' ప్రణాళికను అమలు చేస్తోంది. థార్ ఎడారి ప్రాంతంలో ఉన్న చమురు క్షేత్రాల నుంచి

మిగతా 12లో..





## చంద్రుడి కక్ష్యలోకి ఆర్టెర్‌మిస్-2 మిషన్

**వాషింగ్టన్,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** చంద్రుడిని చుట్టి వచ్చేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా చేపట్టిన ఆర్టెర్‌మిస్-2

మిగతా 12లో..

## తెలంగాణ ప్రభుత్వంపై విజయన్ విమర్శలు

**కేరళ సిఎంతో చర్చకు సిద్ధమని రేవంత్‌కు సవాల్**

**హైదరాబాద్,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** తెలంగాణ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కేరళ సిఎం పినరయ్ విజయన్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వంపై కేరళం సీఎం పినరయి విజయన్ విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు. తెలంగాణ

మిగతా 12లో..

## నటి సుభాషిణి ఆత్మహత్య

**భర్తను అరెస్ట్ చేసిన పోలీసులు**

**చెన్నై,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** చెన్నై నగరంలోని పోరూరులో నటి సుభాషిణి ఆత్మహత్య చేసుకుంది. అపార్ట్‌మెంట్‌లోని తన నివాసంలో సోమవారం ఆమె ఉరి వేసుకుని మృతి చెందింది. ఈ ఘటనపై ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుభాషిణి

మిగతా 12లో..



### ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

## అమలు చేస్తాం

పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం, ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని పేర్కొన్నారు. భాజపా 47 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని 1994లోనే భారతీయ జనతా పార్టీ లేవనెత్తిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు వంటి ఎన్నో అణచివేతలను

మిగతా 12లో..

# సంపాదకీయం

## సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే !

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది. ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్రబాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్లు ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజవాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300- 350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధం గా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అందువల్ల సహజ వాయువు విషయంలో ఒత్తిడి పెంచితే కేంద్రం దిగిరాక తప్పదు. ప్రజలు కూడా ఆందోళనలకు దిగితే తప్ప రాష్ట్రానికి చురుకు పుట్టదు.

## బెంగాల్ ప్రచారంలోకి లియాండ్ర్ పేస్

న్యూఢిల్లీ,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి): పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఇటీవల బీజేపీలో చేరిన టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్‌కు కేంద్ర హోం శాఖ 'ఎక్స్' కేటగిరీ భద్రత కల్పించింది. ఇందులో భాగంగా సీఐఎస్ఎఫ్ సిబ్బందిని ఆయన భద్రత కోసం కేటాయించింది. పశ్చిమబెంగాల్ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించేందుకు లియాండర్ పేస్ సిద్ధపడుతుండటంతో కేంద్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. యాభై రెండేళ్ల లియాండర్ పేస్ గత వారం బీజేపీలో చేరారు. తాను లాంఛనపూర్వకంగా పార్టీలో చేరలేదని, ఒక బాధ్యతతో, దేశానికి సేవచేసే లక్ష్యంతో బీజేపీలో చేరినట్టు చెప్పారు. బీజేపీలో చేరడానికి ముందు మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ తరపున గత ఎన్నికల్లో ఆయన ప్రచారం చేశారు.

# ముగింపు పలికేనా?

మొదటిపేజీ తరువాయి..

ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్‌తో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ చర్చలు జరుపుతున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయని రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. ఇరాన్ విదేశాంగ శాఖా మంత్రితో కూడా ఆసిమ్ మునీర్ కాల్పుల విరమణపై చర్చిస్తున్నట్టు పేర్కొంది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హోర్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ సిద్ధంగా లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒత్తిడులు, తుది గడువులను సహించేది లేదని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. హోర్ముజ్ జలసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదట్లో ఇరాన్‌కు ఏప్రిల్ 6ను డెడ్‌లైన్‌గా విధించారు. హోర్ముజ్‌ను తెరవకపోతే ఇరాన్‌లో నరకం కనిపిస్తుందని ఇష్టారీతిన తిడుతూ డెడ్‌లైన్‌కు ఒక రోజు ముందు ట్రంప్ ఓ పోస్టు పెట్టారు. ఈ తుది గడువును మరో 20 గంటల మేర పొడిగిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన తాజాగా తెరపైకి వచ్చింది. ట్రంప్ బెదిరింపుల వేళ ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ తగిలింది. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మరణించారు. ఈ విషయాన్ని ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. అయితే ఆయన ఎక్కడ హతమయ్యాడనేది వెల్లడించలేదు. టెహ్రాన్‌లోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని సోమవారం ఉదయం ఈ దాడులు చోటుచేసుకున్నాయి. అమెరికన్-జియోనిస్ట్ శత్రువు తెల్లవారుజామున జరిపిన క్రిమినల్ టెర్రరిస్ట్ దాడిలో తమ ఇంటెలిజెన్స్ చీఫ్ మేజర్ జనరల్ మజీద్ ఖాదేమీ మరణించారని, ఆయన తన ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక వ్యక్తి అని ఐఆర్‌జీసీ వెల్లడించింది. గత ఏడాది జూన్ 12న ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో జనరల్ మమహ్మద్ కజేమీ మరణించడంతో ఆయన స్థానంలో మజీద్ ఖాదేమీ బాధ్యతలు చేపట్టారు. ఇజ్రాయెల్-అమెరికా సోమవారంనాడు జరిపిన భారీ దాడుల్లో 25 మందికి పైగా మరణించారు. ప్రతిగా ఇజ్రాయెల్, గల్ఫ్ అరబ్ పొరుగుదేశాలపై ఇరాన్ క్షిపణి దాడులు జరిపింది. ఫిబ్రవరి 28 ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించడంతో ఆ దాడుల్లో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. అనంతరం ఇరాన్ అత్యున్నత భద్రతాధికారి అలీ లారీజాన్ మరణం ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ అయింది. మార్చి 17న నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్, ఆయన కుటుంబ సభ్యులను అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త బలగాలు మట్టుబెట్టాయి.



అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తీవ్రమైంది. ఈనెల 6లోగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవాలని, లేదంటే ఇరాన్‌ను సర్వనాశనం చేస్తామని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. గడువు ముగుస్తుండటంతో ఇదే చివరి అవకాశం అంటూ ట్రంప్ మరో రోజు గడువును పొడిగిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ, అమెరికా చేపట్టిన సాహసోపేతమైన రెస్క్యూ ఆపరేషన్‌పై అంతర్జాతీయంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదంలో చిక్కుకున్న అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధ విమాన సిబ్బందిని సురక్షితంగా కాపాడిన తీరును ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు కొనియాడారు. ఇరాన్ సరిహద్దుల సమీపంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో, సాంకేతిక కారణాల వల్ల లేదా శత్రు దాడుల వల్ల అమెరికాకు చెందిన ఒక ఎఫ్-15 యుద్ధ విమానం ప్రమాదానికి గురైంది. అయితే, అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో అమెరికా సైన్యం మెరుపు వేగంతో స్పందించి, ఇరాన్ గగనతలాన శోధించి ఆ విమానంలోని సిబ్బందిని ప్రాణాలతో కాపాడిన సంగతి తెలిసిందే. ఈ విజయంపై నెతన్యాహు స్పందిస్తూ.. ఇది అమెరికా సైనిక సామర్థ్యానికి, అధ్యక్షుడు ట్రంప్ దృఢ నిశ్చయానికి నిదర్శనమని పేర్కొన్నారు. 'అమెరికన్ మిషన్ అత్యంత కచ్చితత్వంతో జరిగింది. పైలట్లను సురక్షితంగా తీసుకురావడంలో చూపిన ప్రతిభ అసాధారణం' అని ఆయన ప్రశంసించారు. ఈ క్లిష్ట సమయంలో అమెరికాకు ఇజ్రాయెల్ అండగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

## పన్నుల ఎగవేతపై సీరియస్


మొదటిపేజీ తరువాయి..

శాఖల మధ్య డేటా మార్పిడి, పర్యవేక్షణకు పోర్టల్ రూపకల్పనపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. స్థానిక సంస్థలు వినోదపు పన్ను వసూలు, యూపీఐ, పీవోఎస్ లావాదేవీలపై నిఘా పెట్టేలా కొత్త చట్టం ఏర్పాటు తదితర అంశాలపై అధ్యయనం చేయనుంది. 30 రోజుల్లో ప్రాథమిక, 60 రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వనుంది.

## ఓటర్ జాబితా అప్‌డేట్‌కు గడవు

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక విస్తృత పునర్విచారణ ట్రిబ్యునల్స్‌ను ఆదేశించింది. ఓటరు లిస్ట్ నుంచి పేర్లను తొలగించడానికి న్యాయాధికారులు ఇచ్చిన కారణాలతో సహా మొత్తం పత్రాలను పరిశీలించి, నిష్పక్షపాతంగా విచారణ జరపాలని సూచించింది. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపునకు వ్యతిరేకంగా దాఖలైన అప్పీళ్లను నిర్ణయించేందుకు ట్రిబ్యునళ్లు అనుసరించాల్సిన విధానాలను సూచించేందుకు.. ముగ్గురు మాజీ



న్యాయమూర్తులతో ఒక ప్యానల్ ఏర్పాటు చేయాలని కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంఆదేశించింది. ట్రిబ్యునల్స్ పనితీరుకు సంబంధించిన పరిపాలనాపరమైన అంశాలనూ పర్యవేక్షించాలని సూచించింది. ఓటర్లు ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లోనూ తమ అప్పీళ్లను దాఖలు చేయడానికి వీలుగా రసీదులు జారీ చేయాలని జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయాన్ని ఆదేశించింది. మరోవైపు ఓటర్ల జాబితాలోని పేర్లు తొలగించడం లేదా కొత్త పేర్లను చేర్చడంపై వచ్చే అప్పీళ్లను విచారణ చేయడానికి 19 అప్పీలేట్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేసినట్లు సుప్రీం కోర్టుకు ఎన్నికల సంఘం తెలియజేసింది

## పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం

మొదటిపేజీ తరువాయి..

ముడి చమురు ఉత్పత్తిని పెంచింది. రికార్డ్ స్థాయిలో 1202 బ్యారెళ్ల ముడి చమురును జోధ్ పూర్ ఆయిల్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి చేస్తోంది. గతేడాది ఇక్కడి నుంచి రోజుకు 705 బ్యారెళ్ల ఉత్పత్తి మాత్రమే జరిగేది. ఈ సంక్షోభం నేపథ్యంలో గతేడాది కన్నా 70 శాతం అధిక చమురు ఉత్పత్తిని పెంచింది. ఆయిల్ ఇండియా, జైసల్మేర్‌లోని బఘేవాలా చమురు క్షేత్రం నుండి ముడి చమురును ట్యాంకర్ల ద్వారా గుజరాత్‌లోని మెహసానాలో ఉన్న ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ ప్లాంట్లకు రవాణా చేస్తుంది. అక్కడి నుండి, ఆ ముడి చమురును పైప్‌లైన్ ద్వారా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న కోయాలి ర్గి÷నైరీకి రవాణా చేస్తారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఆయిల్ ఇండియా తన రాజస్థాన్ ఫీల్డ్ నుంచి 43,773 మెట్రిక్ టన్నుల ముడి చమురును ఉత్పత్తి చేసింది. ఈ ఏడాది 32,787 మెట్రిక్ టన్నుల కన్నా ఎక్కువ ఉత్పత్తి చేస్తోంది. థార్ ఎడారిలోని చమురు ఈ సమయంలో కీలకంగా మారుతోంది. బికనేర్-నాగౌర్ సబ్ బేసిన్‌లో ఉన్న బఘేవాలా చమురు క్షేత్రం భారతదేశంలోని కొన్ని చమురు క్షేత్రాల్లో ఒకటి. ఆయిల్ ఇండియా 19 బావులలో సీఎస్ఎస్ కార్యకలాపాలను పూర్తి చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే సుమారుగా 72 శాతం పెరుగుదల. 1991లో ఈ ప్రాంతంలో చమురును గుర్తించారు. 200.26 చదరపు కి.మీ విస్తీర్ణంలోని థార్ చమురు క్షేత్రంలో 52 బావులు ఉండగా, 33 పనిచేస్తున్నాయి. ఆయిల్ ఇండియా 2018లో తొలిసారిగా సీఎస్ఎస్ టెక్నాలజీని ప్రారంభించింది. ఈ క్షేత్రం నుంచి భారీ స్థాయిలో వెలికితీతకు వీలవుతుంది.

## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

# అమలు చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

భాజపా కార్యకర్తలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉత్సాహపరిచేలా పలు అంశాలను పేర్కొన్నారు. మన కార్యక్రమం చురుగ్గా ముందుకెళుతోంది. ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలపై తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. మంచి పురోగతి కనిపిస్తోంది. అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి భాజపా కట్టుబడి ఉంది. బ్రిటీష్ కాలం నాటి చట్టాలను రద్దు చేశాం. కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటివి చేపట్టాం అని ప్రధాని మోదీ అన్నారు. 'ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలా మంది వాదించారని, కానీ దాన్ని చేసి చూపించామని ప్రధాని మోదీ అన్నారు. ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని భావించారని, కానీ రద్దు చేసి చూపించామని అన్నారు. అలాగే, ఎన్డీయే కూటమి కూడా 25 ఏళ్లు పూర్తి చేసుకుందని ప్రధాని మోదీ అన్నారు. ప్రజల కోసం, జాతి ప్రయోజనాల కోసం ఈ కూటమి పనిచేస్తోందన్నారు.



## చంద్రుడి కక్ష్యలోకి ఆర్టెర్‌మిస్-2 మిషన్

మొదటిపేజీ తరువాయి..

మిషన్ మరి కొన్ని గంటల్లో సరికొత్త రికార్డు నెలకొల్పనుంది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములతో కూడిన ఒరాయన్ వ్యోమనౌక ఇప్పటికే చంద్రుడి గురుత్వాకర్షణ ప్రభావం పరిధిలోకి వెళ్లింది. ఈస్టర్న్ డేలైట్ టైమ్ అమెరికా కాలమానం ప్రకారం, 6న సాయంత్రం 7.07 గంటలకు భూమి నుంచి గరిష్ఠంగా 252,757 మైళ్ల దూరానికి వ్యోమనౌక చేరుకుంటుంది. భారత కాలమానం ప్రకారం మంగళవారం తెల్లవారుజామున సుమారు 4.35 గంటల సమయంలో వ్యోమనౌక ఈ గరిష్ఠ దూరానికి చేరుకుంటుంది. దీంతో, ఇది భూమ్మీద నుంచి అత్యధిక దూరానికి చేరిన మానవసహిత యాత్రగా నిలిచిపోతుంది. 1970లో నాసా చేపట్టిన అపోలో-13 మిషన్ కంటే 4,102 మైళ్ల అధిక దూరానికి ఒరాయన్ నౌక చేరుకుంటుంది. ఈ మిషన్‌లో భాగంగా నాసా ఆస్ట్రోనాట్స్ రీడ్ వైస్‌మెన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టీనాతో పాటు కెనడా వ్యోమగామి జెరెమీ హాన్సన్ చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తూ ఫొటోలు తీయనున్నారు. సాధారణంగా జాబిల్లికి చెందిన ఒకవైపు మాత్రమే భూమ్మీద నుంచి కనిపిస్తుంది.
భూమ్మీద నుంచి చూడటం సాధ్యం కాని రెండో వైపును ఫార్ సైడ్ అని శాస్త్రవేత్తలు పిలుస్తారు. తాజా మిషన్‌లో ఆస్ట్రోనాట్స్ ఫార్ సైడ్‌న ఉన్న ఉపరితలాన్ని ఫొటోలు తీయనున్నారు. చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తూ ఉపరితలానికి 4 వేల మైళ్ల ఎత్తునుంచి ఈ ఫొటోలు తీసుకున్న అనంతరం భూమివైపు తిరుగుప్రయాణం అవుతారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున ఈ ÷÷-లైబై ప్రక్రియ ప్రారంభం అవుతుంది. మిషన్ అనంతరం ఏప్రిల్ 10న వ్యోమగాములు భూమికి చేరుకుంటారు.


తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసే) శాఖ
ప్రాథమిక ప్రకటన
కలెక్టరేట్ : మహబూబ్‌నగర్
ఫారం-VI
(చట్టం-30/2013 సెక్షన్ 11(1) మరియు రూల్-19 యొక్క ఉప రూల్(1) చూడుము)

నెం.Rev/G1/LAG/0014/2026-G-Section తేది: 18-03-2026

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టరు వారు మిడ్జిల్ గ్రామం, మిడ్జిల్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎ.1.22½ గుంటల మొత్తం విస్తీర్ణం గల భూమిని ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పరిధిలో ఎంఎల్1 కాలువపై డిస్ట్రిబ్యూటరి - 46 యొక్క నిర్మాణం కొరకు అవసరమై ఉన్నదని భావిస్తున్నారు. భూసేకరణ, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013లో సక్రమ పరిహారం మరియు పారదర్శకత హక్కు యొక్క ఛాప్టర్-II & III యొక్క నిబంధనల యొక్క వర్తింపు నుండి మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పకు జి.ఓ.ఎం.ఎస్. నెం.51, ఇరిగేషన్ & సిఏడి (ఎల్ఏ ఆర్&ఆర్/ఎ2) శాఖ, తేది 25.07.2017 ప్రకారం ప్రభుత్వం మినహాయింపు ఇచ్చినది. అందువలన సదరు చట్టం యొక్క సెక్షన్ 4(1) క్రింద అవసరమైన విధంగా సామాజిక ప్రభావ మదింపు అధ్యయనం చేయబడలేదు. భూసేకరణ కారణంగా నిర్వాసితులు కానున్న కుటుంబాల సంఖ్య లేవు. బాధిత కుటుంబాల యొక్క పునరావాస మరియు పునఃస్థాపన నిమిత్తం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నియమించబడినారు.

మిడ్జిల్ గ్రామం, మిడ్జిల్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎ.1.22 1/2 గుంటల మొత్తం కొద్దిగా ఎక్కువ లేదా తక్కువ భూమి కొలతల యొక్క భాగం సదరు పైన తెల్పిన ప్రాజెక్టు కొరకు ప్రకటించబడినది మరియు స్వాధీనత క్రింద దాని యొక్క వివరణాత్మక వివరణ దిగువ ఇవ్వబడినది.

గ్రామం: మిడ్జిల్ మండలం:మిడ్జిల్
జిల్లా: మహబూబ్‌నగర్

| క్రమ సంఖ్య | సర్వే నెం. | మెట్ట/ తరి | | భూమి రకం | భూసేకరణ క్రింద వచ్చే విస్తీర్ణం (ఎకరాల్లో) | ఆసక్తి గల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 421 | మెట్ట | | పట్టా | 0.09 | చౌట్ల చంద్రయ్య తండ్రి బాల నాగయ్య | - | - | - | - | - | - |
| 2 | 422 | మెట్ట | | పట్టా | 0.01 | చౌట్ల పెద్ద జంగయ్య తండ్రి బాల నాగయ్య | - | - | - | - | - | - |
| 3 | 424 | మెట్ట | | పట్టా | 0.01 | చౌట్ల చంద్రయ్య తండ్రి బాల నాగయ్య | - | - | - | - | - | - |
| 4 | 425 | మెట్ట | | పట్టా | 0.09½ | చౌట్ల శ్రీశైలం తండ్రి బాల నాగయ్య | - | - | - | - | - | - |
| 5 | 429 | మెట్ట | | పట్టా | 0.08 | కమ్మరి అంజయ్య తండ్రి అనంతయ్య | - | - | - | - | - | - |
| 6 | 429 | మెట్ట | | పట్టా | 0.08 | కమ్మరి చంద్రమౌళి తండ్రి అనంతయ్య | - | - | - | - | - | - |
| 7 | 429 | మెట్ట | | పట్టా | 0.07½ | కమ్మరి అమృత భర్త సాయి బాబు | - | - | - | - | - | - |
| 8 | 429 | మెట్ట | | పట్టా | 0.07 | కమ్మరి అల్లరి తండ్రి అనంతయ్య | - | - | - | - | - | - |
| 9 | 429 | మెట్ట | | పట్టా | 0.08 | కమ్మరి భాస్కర్ తండ్రి అనంతయ్య | - | - | - | - | - | - |
| 10 | 427 | మెట్ట | | పట్టా | 0.03½ | కమ్మరి ప్రమీలమ్మ భర్త వీరయ్య | - | - | - | - | - | - |
| | మొత్తం | | | | 1.22½ | | | | | | | |

ఇందుకు సంబంధించిన వారందరికి భూసేకరణ, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 (చట్టం నెం.30 ఆఫ్ 2013)లో సక్రమ పరిహారం మరియు పారదర్శకత హక్కు యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనల క్రింద ఇందుకు వారందరికీ ఈ ప్రకటన చేయబడినది.

భూమి యొక్క ప్లాన్ జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూ.సే., ఆర్&ఆర్, యూనిట్-II, ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్ వారి కార్యాలయంలో ఏ పని రోజునైనా పనివేళల్లో పరిశీలించుకోవచ్చును. సదరు చట్టం యొక్క సెక్షన్ (12) క్రింద నిర్దేశించబడిన మరియు ఏర్పాటు చేయబడిన విధంగా వారి పనిని సక్రమంగా చేపట్టుట కొరకు భూమిలోకి ప్రవేశించుటకు మరియు సర్వే చేయుటకు ఏదేని భూమి యొక్క ఎత్తు పల్లాలను తీసుకొనుటకు, సబ్ సాయిల్ త్రవ్వుటకు లేదా బోర్ వేయుటకు & అవసరమైన అన్ని ఇతర చర్యలను చేపట్టుటకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎల్ఎ ఆర్ & ఆర్, యూనిట్-II, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, మహబూబ్‌నగర్ వారికి మరియు అతని సిబ్బందికి అధికారం ఇచ్చుటకు జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ / కలెక్టర్-కం-సరియైన ప్రభుత్వం వారు సంతోషించు చున్నారు.

చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద కలెక్టర్ ముందస్తు ఆమోదం లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి ఏ వ్యక్తి కూడా అట్టి భూమి యొక్క ఏదేని లావాదేవీలు లేదా లావాదేవీలకు కారణమయ్యే దేనిని అంటే అమ్మకం/ కొనుగోలు వగైరాలు చేయరాదు లేదా అట్టి భూములపై ఎటువంటి తాకట్టు రుణభారాలు కల్పించరాదు.

స్వాధీనతకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ సమక్షంలో చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి 60 (అరవై రోజులు) లోగా ఆసక్తి గల వ్యక్తులు వారి అభ్యంతరాలను సమర్పించవచ్చును.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్ఎ ఆర్&ఆర్ యూనిట్-II, ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్
సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహబూబ్‌నగర్
సం/- జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్

DIPR RO.No.12/LA/PP/Advt/Pub/2026-27

## బీటీ రణదివే 36వ వర్ధంతి ఘన నివాళి



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :** సిఐటియు ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల అడ్డా వద్ద కామ్రేడ్ బీటీ రణదివే గారి 36వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించబడింది. సిఐటియు జిల్లా సహా కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి ముఖ్యంగా పాల్గొన్నారు. క్రిష్ణమాచారి మాట్లాడుతూ, బీటీ రణదివే కార్మిక ఉద్యమంలో అసామాన్య సేవలందించిన నిస్వార్థ నేత అని, బ్రిటిష్ కాలంలో బొంబాయిలో కార్మిక సంఘాలు స్థాపించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించడం, పాలకుల వ్యతిరేక విధానాలకు ప్రతిఘటనగా ఐక్యమైన కార్మికోద్యమాన్ని నిర్మించడం నిజమైన నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల నాయకులు రమేష్, గణేష్, మహేష్, సురేశ్, ఆకాష్, సతీష్ పాల్గొన్నారు

## లక్షెటిపేట కాంగ్రెస్ ఇంచార్జిగా ముజఫర్ అలీ ఖాన్



**జన్నారం, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా లక్షట్ పేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా జన్నారం మండలం కు చెందిన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముజఫర్ అలీఖాన్‌ను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలను కలుపుకొని తన శక్తివంతం లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ముజాఫర్ అలీ ఖాన్ తెలిపారు.

## పీఎం శ్రీ పథకంలో నిధుల గోలమాల్

**– సిర్పూర్ (టి) జెడ్పీహెచ్ఎస్‌లో అక్రమాల ఆరోపణలు**
**– జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి నిజానిజాలు బయటపెట్టాలని:బి**
**– స్థానికులు తల్లిదండ్రుల డిమాండ్:బిబి**



**సిర్పూర్ (టి) నియోజకవర్గ ఏప్రిల్ 6, ప్రతినిధి ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధుల వినియోగంపై తీవ్ర వివాదం నెలకొంది. పాఠశాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను నియమ నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పీఎం శ్రీ మార్గదర్శకాల ప్రకారం, పాఠశాలల్లో జరిగే కొనుగోళ్లు పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా నమోదు చేయాలి. అలాగే కమర్షియల్, వ్యక్తిగత, సంస్థాగత వర్గాలుగా మాత్రమే వెండర్లను ఎంపిక చేయాలి. ముఖ్యంగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు లేదా వారి కుటుంబ సభ్యులకు పనులు ఇవ్వకూడదనే నిబంధన స్పష్టంగా ఉంది (కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంటరెస్ట్). అయితే సిర్పూర్ (టి) జెడ్పీహెచ్ఎస్‌లో ఈ నిబంధనలు ఉల్లంఘించబడినట్లు పత్రాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయుడి కుటుంబ సభ్యురాలు అయిన వ్యక్తి పేరిట మూడు విడతలుగా రూ.1,78,500, రూ.1,20,000, రూ.93,480 చొప్పున మొత్తంగా రూ.3,91,980 చెల్లింపులు జరిపినట్లు రికార్డుల్లో నమోదైంది. ఇది నిబంధనలకు విరుద్ధమని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదే విధంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి పేరిట రూ.2,31,000, హిందీ ఉపాధ్యాయుడికి రూ.3,28,250, ఇతర సిబ్బందికి లక్షల్లో చెల్లింపులు జరిపినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి. మొత్తం నిధుల వినియోగంపై స్పష్టత లేకపోవడంతో అనుమానాలు మరింత పెరుగుతున్నాయి. పీఎం శ్రీ మార్గదర్శకాల ప్రకారం రూ.75,000 కంటే ఎక్కువ ఖర్చులకు కోటేషన్లు తప్పనిసరి. అలాగే బ్యాంక్ ఖాతాల ద్వారా పారదర్శకంగా చెల్లింపులు జరగాలి. కానీ ఇక్కడ ఆ ప్రక్రియలు సక్రమంగా పాటించలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయబడినట్లు తెలుస్తోంది. జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి నిజానిజాలు బయటపెట్టాలని స్థానికులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓల స్పందన కోసం ప్రయత్నించగా స్పష్టమైన సమాధానం రాలేదు. పీఎం శ్రీ నిధుల వినియోగంపై పారదర్శకత పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమంగా చెట్లు నరికిన వ్యక్తి పట్టివేత



**జన్నారం, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి) :** జన్నారం డివిజన్ తాళ్లపేట రేంజ్ పరిధిలోని తపాలాపూర్ సెక్షన్ రిజర్వు ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమంగా టేకు చెట్లను నరికి వేయడమే కాకుండా అడవి ప్రాంతంలో నిప్పు పెట్టినందుకు అటవీశాఖ అధికారులు కేసు నమోదు చేసి నిందితుని అదుపులోకి తీసుకున్నారు. తాళ్ల పేట ఎమ్మార్వో సుష్మారావు తెలిపిన వివరాల ప్రకారం దండ పెల్లి మండలానికి చెందిన జైనేని రాజేష్ అనే వ్యక్తి తపలాపూర్ సెక్షన్ రిజర్వుపారేసి ప్రాంతంలో అక్రమంగా చెట్లు నరికి వేసినందుకు,అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టినందుకు గాను ఆ వ్యక్తిని పట్టుకొని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి నిందితున్ని రిమాండ్కు పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ సుష్మా రావు మాట్లాడుతూ అటవీ సంపదలను నాశనం చేసిన, అక్రమంగా చెట్లు నరికిన, అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులకు, అటవీ సంపదకు హాని కలిగించే విధంగా చేసిన అట్టివారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థుల కల సాకారం : జిల్లాకే ప్రభుత్వ యూనివర్సిటీ

### హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థి లోకం





**నేరడిగొండ ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి :** జిల్లా కేంద్రంలోనే ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చారిత్రాత్మక ప్రకటన చేశారు. సోమవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. జిల్లాలో యూనివర్సిటీ లేకపోవడంతో ఆదివాసీ, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్య కోసం హైదరాబాద్, నిజామాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల విద్యార్థులు ఆర్థికంగా, ప్రయాణ పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గత కొంతకాలంగా విద్యార్థి సంఘాలు, సామాజిక కార్యకర్తలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ పోరాటం చేస్తున్నారు. జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్, సామాజిక కార్యకర్తలు సోలంకి ప్రశాంత్, నర్సింగ్ దాస్ తదితరులు పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించారు. గతంలో జిల్లాకు రావాల్సిన గిరిజన యూనివర్సిటీ ములుగుకు తరలిపోవడంతో జరిగిన అన్యాయాన్ని కూడా వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొత్తగా మంజూరు చేసే యూనివర్సిటీని నిర్మల్ జిల్లాకు కాకుండా అదిలాబాద్ జిల్లాలోనే ఏర్పాటు చేయాలని నిరంతరం డిమాండ్ చేశారు. ఇటీవల మార్చి 7న నేరడిగొండ మండలానికి విచ్చేసిన జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును రాథోడ్ సందీప్ బృందం కలిసి వినతి పత్రం అందజేసింది. అదిలాబాద్ జిల్లాలో గిరిజన, ఆదివాసీ విద్యార్థులు అధికంగా ఉన్నారని, ఉన్నత చదువుల కోసం ఇతర జిల్లాలకు వెళ్లడం వల్ల పేద విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేయాల్సి వస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూల నిర్ణయం వెలువడింది. జిల్లా కేంద్రంలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. యూనివర్సిటీకి అవసరమైన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

యూనివర్సిటీ ఏర్పాటుతో జిల్లాలో ఉన్నత విద్య అవకాశాలు పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే మళ్లీ జిల్లాకు వచ్చి యూనివర్సిటీ పనులకు స్వయంగా శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రకటనపై జిల్లావ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు. రాథోడ్ సందీప్ మాట్లాడుతూ, అదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని తమ విన్నపాన్ని మన్నించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో జిల్లాలోని వేలాది మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చేరువవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం లక్ష్యంగా బీజేపీని స్థాపించారు





**– రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**మంచిర్యాల, 6,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :**
పేద ప్రజల సంక్షేమం మరియు దేశ అభివృద్ధి కోసం పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కుని సోమవారం మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. ముందుగా పట్టణంలోని ఐబీ చౌరస్తాలో రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌లు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం పట్టణ ప్రధాన వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకుని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, 1980 ఏప్రిల్ 6న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి, ఎల్.కే. అద్వానీలు దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం లక్ష్యంగా బీజేపీని స్థాపించారని తెలిపారు. 1984లో కేవలం రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన పార్టీ ప్రస్థానం, నేడు 303 సీట్లకు ఎదగడం కార్యకర్తల కృషి ఫలితమని అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో మూడుసార్లు అధికారం చేపట్టిన బీజేపీ ప్రస్తుతం 21 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని వివరించారు. కార్యకర్తలకు గౌరవం, గుర్తింపు ఇచ్చే పార్టీ బీజేపీ మాత్రమేనని పేర్కొన్నారు. యువ నాయకుడైన నితిన్ నబిన్‌ను జాతీయ అధ్యక్షుడిగా నియమించడం బీజేపీ ప్రత్యేకత అని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్యకర్తల కృషితో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, గాజుల ముఖేష్ గౌడ్, దుర్గం అశోక్, అమరాజుల శ్రీదేవి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, ఆకుల అశోక్ వర్ధన్, గోలి రాము, బేర సత్యనారాయణ, అక్కల రమేష్, కమలాకర్ రావు, అమిరిశెట్టి రాజ్‌కుమార్, కుర్రె చక్రవర్తి, సత్రం రమేష్, కస్తూరి నాగరాజు, పట్టి వెంకట్ కృష్ణ, దేగ బాపు, బొద్దున మల్లేష్, రమణరావు, జయరామరావు, నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**– మంచిర్యాల జిల్లా నూతన కమిటీ ఎన్నిక**



**మంచిర్యాల,6, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం ఘనంగా జరిగింది. (బెల్లంపల్లి), (మందమర్రి), (రామకృష్ణాపూర్), (శ్రీరాంపూర్) ప్రాంతాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశానికి శ్రమ శక్తి అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమ నాయకుడు పెట్టం లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గజ్జెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడిగా రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శిగా పూదరి నరసయ్య, కోశాధికారిగా బింగి రాజేశం (శ్రీరాంపూర్) ఎన్నికయ్యారు. సలహాదారులుగా పెట్టం లక్ష్మణ్, ఎస్. మహేందర్, రాజు, బోడ రాజమౌళి, గెల్లి రాజలింగు, రెక్కల నారాయణరెడ్డి, గట్టు ప్రమోద్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా ఏ. గోపాలకృష్ణ (గోలేటి), ఏ. గంగయ్య (శ్రీరాంపూర్), రేణిగుంట్ల కొమురయ్య (మందమర్రి), ఎం.ఎ. రహమాన్ (బెల్లంపల్లి), పానుగంటి పోశయ్య (పాత మంచిర్యాల), నూనె మల్లయ్య (శ్రీరాంపూర్), బూర్ల జ్ఞాని (హైటెక్ సిటీ) బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులుగా జెట్టి మురహరి, సుంకరి రమేష్ (అమ్మ గార్డెన్), కల్వల చంద్రయ్య (శ్రీరాంపూర్), ఆడెపు రాజయ్య (మందమర్రి), ఎరుకల సుందర్ రావు (బెల్లంపల్లి), దేవులపల్లి రామస్వామి (మంచిర్యాల), కలువల నరసయ్య (రామకృష్ణాపూర్), పోతురాజుల చంద్రయ్య (ఆర్ఆర్ నగర్), దొంతుల సాయన్న, మంచాల రామయ్య ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పేరాల రాజమల్లు (బెల్లంపల్లి), మంచి రాజేశ్వర్, కంతం సతీష్ (సిసిసి), నిచ్చకొల్ల అంజయ్య (అమ్మ గార్డెన్), గోపతి లక్ష్మణ్ (లక్ష్మీ నగర్), పప్పు నారాయణ (అమ్మ గార్డెన్స్), గోనే తిరుపతిరావు (సిసిసి) బాధ్యతలు చేపట్టారు. సమావేశంలో పలు ముఖ్య తీర్మానాలు ఆమోదించారు. సింగరేణి బొగ్గు పెన్షన్ దారులకు పెన్షన్ పెంపు, కనీస పెన్షన్‌ను 15 వేలకు కు పెంచడం, కరువు భత్యంతో కూడిన పెన్షన్ అమలు, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు పరిమితిని రూ.8 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచడం, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు గ్రాట్యుటీని 20 లక్షలకు పెంచడం, ఇల్లు లేని వారికి కంపెనీ ఖాళీ క్వార్టర్ల కేటాయింపు, ఆసరా, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డు వంటి పథకాల అమలు వంటి డిమాండ్లు చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధన కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఆసక్తి ఉన్న ఉద్యోగులు సంఘంలో చేరి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

## పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్



**మంచిర్యాల,6, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలంలోని బద్దంపెల్లి గ్రామంలో పోడు భూములు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న ఆదివాసి గిరిజన, బలహీన వర్గాలకు చెందిన పేద రైతులకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమిని ఆధారంగా చేసుకుని సాగు చేస్తున్న పేద రైతులు ఎన్నో ఏళ్లుగా అదే భూమిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నప్పటికీ ఇప్పటికీ పట్టాలు లేకపోవడం అన్యాయమని అన్నారు. పోడు భూముల విషయంలో పట్టాలు ఇస్తామని ప్రభుత్వం పలుమార్లు హామీ ఇచ్చినా అమలు చేయకపోవడం రైతుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పట్టా పాసు పుస్తకాలు లేకపోవడంతో రైతులు ప్రభుత్వ పథకాలు, ముఖ్యంగా రైతు భరోసా వంటి సాయానికి దూరమవుతున్నారని, పంట రుణాలు కూడా పొందలేకపోతున్నారని తెలిపారు. దీంతో బయట వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకుని వ్యవసాయం సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలని, లేనిపక్షంలో రైతులను సమీకరించి పట్టాలు వచ్చేవరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: అందె పురుషోత్తం (సిపిఐ వేమనపల్లి మండల కార్యదర్శి), బోగారపు శంకర్ (సిపిఐ మండల సహాయ కార్యదర్శి), నరాల ప్రహ్లాద్ (బీకేఎంయు జిల్లా సహాయ కార్యదర్శి), మానేపల్లి సమ్మయ్య (రైతు సంఘం గ్రామ అధ్యక్షుడు), నాయిని గట్టయ్య (గ్రామ కార్యదర్శి), కొండపల్లి వెంకటి, నరసింహ చారి, బురుస నాగయ్య, అరికిల భీమయ్య, తెల్లగ నారాయణ, తోకల హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## వేమనపల్లి మండలంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మంచిర్యాల, 6, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ఏటా రవికుమార్ పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో చివరి వరుసలో ఉన్న వ్యక్తి సంక్షేమమే లక్ష్యంగా ప్రారంభమైన బీజేపీ ప్రయాణం, నేడు నరేంద్ర మోదీ నాయకత్వంలో "సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" నినాదంతో ముందుకు సాగుతోందన్నారు. దేశమే ముందు అనే సిద్ధాంతంతో, అంత్యోదయమే లక్ష్యంగా, వికసిత భారత నిర్మాణమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తోందని తెలిపారు. జాతీయవాద భావనలు, జాతీయ సమైక్యత పట్ల నిబద్ధత, ప్రజాస్వామ్య పద్ధతులు, రాజ్యాంగ స్ఫూర్తితో విలువల ఆధారంగా సుపరిపాలన అందిస్తూ, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ అవతరించిందన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఎనుముల వెంకటేష్, కొప్పుల చరణ్ రాజ్, మండల ఉపాధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, నగోషా పోషన్న, మహిళ మోర్చా అధ్యక్షురాలు ముడిమడుగుల లావణ్య, అలాగే నాయకులు కుబిడే అంజన్న, చీడెం శ్రీకాంత్, పదిరే మహేష్, ముడిమడుగుల శంకర్, చౌదరి మధునయ్య, కొరకుప్పుల విజయ్ కుమార్, వొంద్ర సత్తన్న, తాళ్లపల్లి కిష్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం

**– పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆకుల రాజశేఖర్**



**నేరడిగొండ, ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి :** నేరడిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కార్యకర్తలు, నాయకులు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ పోషిస్తున్న కీలక పాత్రను కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా కార్యదర్శి గాదె శంకర్, జిల్లా మాజీ ఓబిసి మోర్చా కార్యదర్శి గట్టు నారాయణ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం గర్వించదగ్గ స్థాయికి చేరుకుందని, రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో పార్టీ మండల ఉపాధ్యక్షులు అడెపు రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు రాజేశ్వర్, రంజిత్ తో పాటు నాయకులు బక్రే శంకర్, కోటేష్, పరుశు రాం, శ్రీధర్ రెడ్డి, ఉత్తమ్ సింగ్ మరియు మాజీ ఎంపీటీసీ దురువ రాజు తదితరులు పాల్గొన్నారు. పార్టీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడిగా తాళ్ళ రవిందర్



**ఆదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా తాళ్ళ రవిందర్ నియమితులయ్యారు. పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న గారి ఆదేశాల మేరకు ఆదివారం ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా తాళ్ళ రవిందర్ మీడియా ద్వారా తన కృతజ్ఞతలను తెలియజేశారు. తాళ్ళ రవిందర్ మాట్లాడుతూ, నా మీద నమ్మకంతో ఆదిలాబాద్ జిల్లా బాధ్యతలను అప్పగించిన నా దైవం, నా నాయకుడు తీన్మార్ మల్లన్న కి నా శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. ఈ పదవిని ఒక అధికారంగా కాకుండా, జిల్లా ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యతగా భావిస్తున్నాను. అలాగే నాకు అండగా నిలిచిన జిల్లా ఇంచార్జి కొమ్ముల ప్రవీణ్ రాజ్ కి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజినీ కుమార్ యాదవ్ అన్న కి నాయొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ జెండాను జిల్లాలోని ప్రతి గడపకు తీసుకెళ్లడమే నా లక్ష్యం. నిరుద్యోగులు, రైతులు మరియు బడుగు బలహీన వర్గాల గొంతుకై పనిచేస్తూ.. జిల్లాలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తాను. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాజ్యాధికార సాధన దిశగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాను అని మీడియా ద్వారా తెలియజేశారు. ఈ నియామకం పట్ల జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవిందర్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలిలో మార్పులు అవసరం: కలెక్టర్ హరిత

**– ఆసిఫాబాద్‌లో వైద్య శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహణ**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి) :** ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఆరోగ్య లక్షణాలు తప్పని సరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ హరిత సూచించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 2కే రన్ ర్యాలీని అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుబోద్ కుమార్‌లతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ నడక, వ్యాయామం చేయడం అవసరమని చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరూ నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య చిట్కాలు పాటిస్తే మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన––ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు జిల్లాలో 'ఆరోగ్య వారం' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ర్యాలీ కుమ్రం భీం చౌక్ మీదుగా బస్టాండ్ వరకు, అక్కడి నుంచి అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాం ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లాలో నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం పరిశీలించారు. గోదాంలో భద్రపరచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్





సవివరంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, డబుల్ లాక్ వ్యవస్థ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అదేవిధంగా, గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది పనితీరును కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటంలో ఈవీఎంల భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీ అత్యవసర వైద్య సేవలు నిరంతరం అందించాలి

- ఆసుపత్రుల్లో సదుపాయాలు పెంపుపై దృష్టి
- వనపర్తిలో ఐసీయూ ఏర్పాటు దిశగా చర్యలు: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి): ఆరోగ్య శ్రీ అప్రూవల్ రాలేదనే కారణంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర సేవలను నిలిపివేయరాదని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఆయన పాల్గొన్నారు.




గత ఏడాదిలో 3.65 లక్షల ఓపీడీ, 33 వేల ఐపీడీ కేసులు నమోదయ్యాయని, నెలకు 90–150 కేసులు మహబూబ్‌నగర్‌కు రిఫర్ అవుతున్నాయని అధికారులు తెలిపారు. జిల్లాలోనే చికిత్స అందించేందుకు అవసరమైన సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఐసీయూ ఏర్పాటు, మౌలిక వసతుల మెరుగుదల, పెబ్బేర్ ఆసుపత్రి నిర్మాణ వేగవంతం, ఖిల్లా గణపురంలో అంబులెన్స్ ఏర్పాటు, రాత్రివేళ సీనియర్ వైద్యుల అందుబాటు వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రసవాలు, పిల్లల వైద్యం, కంటి చికిత్సలో మెరుగైన పనితీరును అభినందించిన ఆయన, సిబ్బంది కొరతను ఔట్‌సోర్సింగ్ ద్వారా సర్దుబాటు చేయాలని సూచించారు.

# అరెస్టు చేసిన పిడిఎస్ యు నాయకులను వెంటనే విడుదల చేయాలి.

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) ఇంటర్ మీడియట్ బోర్డు ను ముట్టడించిన (పిడిఎస్ యు) నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని (పిడిఎస్ యు) జిల్లా సహాయ కార్యదర్శి రాజు అన్నారు.



ముందస్తు అడ్మిషన్లను వ్యతిరేకిస్తూ (పిడిఎస్ యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు ను ముట్టరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న కార్పొరేట్ , ప్రైవేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలని ,నిబంధనలకు విరుద్ధంగా పర్మిషన్లు లేకుండా హాస్టల్స్ నడుపుతున్న కళాశాలను తక్షణమే మూసివేయాలని , ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో విచ్చలవిడిగా ఫీజులో వస్తువులు చేస్తున్న పరిస్థితి ఉన్నది దీన్ని అరికట్టడం కోసం ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి .వేసవి సెలవుల్లో కళాశాలలు నడుపుతున్న వాటిపై చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు IIT,JEE,NEET తదితర పోటీ పరీక్షల అకాడమిక్ క్యాలెండర్ రూపొందించాలనీ తదితర డిమాండ్లతో ఈరోజు ఇంటర్ బోర్డు ను ముట్టడిస్తున్న ( పిడిఎస్ యు ) నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-దేశం కోసం,ధర్మం కోసం పాటుపడేది భారతీయ జనతా పార్టీ

-బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం నారాయణ పేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో మఖ్తల్ భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ అధ్యక్షులు బాయికాటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో





అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య బిజెపి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న ఆవిర్భవించి అటల్ బిహారీ వాజ్పేయి ఎల్ కె అద్వానీ నేతృత్వంలో పార్టీ స్థాపించబడిందని అన్నారు. దేశం కోసం ,ధర్మం కోసం పాటుపడుతున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. అధికారంతో సంబంధం లేకుండా దేశం కోసం అహర్నిశలు పనిచేస్తున్న పార్టీ కార్యకర్తల సేవలను ఆయన కొనియాడారు. మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబడే విధంగా మన ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారని అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. పొత్తులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితి నుంచి సంపూర్ణ మద్దతుగా ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు బీజేపీ బలపడిందని చెప్పుకొచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనకడుగు వేశాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్దే లక్ష్యంగా అడుగులు వేస్తోందని బి.కొండయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కర్ని స్వామి,జిల్లా నాయకులు దేవరెంటి నరసింహారెడ్డి, కల్లూరు నాగప్ప కురువ హనుమంతు మున్సిపల్ కౌన్సిలర్లు పీకే నరసింహ, టప్ప కృష్ణ , సూర్య ఆంజనేయులు, మల్లేష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు లింగం, టప్ప అశోక్ మాజీ కౌన్సిలర్లు బుగ్గన, రేణుక నరసింహ, కావలి సత్యనారాయణ, పట్టణ నాయకులు గోపాల్ రెడ్డి, సత్యనారాయణ,విద్యా సాగర్, రాజశేఖర్, నగేష్ ,శివరాములు, మహదేవ్ , బీజేవైఎం జిల్లా నాయకులు మంజునాథ్, ఆంజనేయులు, నవీన్, శ్రీధర్, నాగరాజు, రాము, శ్రీనివాస్, కొండయ్య, ఆంజనేయులు హీరోలాల్ , చెన్నప్ప, ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల త్వరిత పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

గద్వాల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణికి వివిధ సమస్యలపై వచ్చిన ఆర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఐడిఓసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు.వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 103 దరఖాస్తులు అందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మండల స్థాయిలోనే అధికారులు ఫిర్యాదులను పరిష్కరిస్తే ప్రజలు చిన్న సమస్యల కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం ఉండదన్నారు.శాఖల అధికారులు క్రమం తప్పకుండా సిబ్బందితో సమావేశాలు నిర్వహించి ప్రజావాణి ఆర్జీలను వేగంగా పరిష్కరించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6వ తేదీ నుంచి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఫుడ్ సేఫ్టీ,ఎయిడ్స్,యోగా తదితర అంశాలపై వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన సూచనలు అందించాలని సూచించారు.అలాగే తహసీల్దార్లు,ఎంపీడీవోలు





తమ పరిధిలోని గురుకుల పాఠశాలలు,వసతి గృహాలను తరచూ సందర్శించి పర్యవేక్షణ చేయాలని చెప్పారు.99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా పాత ఫైళ్ల క్లియరెన్స్,పరిశుభ్రత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని,నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు.సెన్సస్ పనులపై సూపర్వైజర్లు,ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇస్తున్నందున సంబంధిత శాఖలు సమన్వయంతో సహకరించాలని కలెక్టర్ సూచించారు.

# గ్రీవెన్స్ డేలో 15 ఫిర్యాదులు స్వీకరణ-త్వరిత పరిష్కారానికి ఎస్పీ ఆదేశాలు

గద్వాల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి): సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల సమస్యల పరిష్కారానికి,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువయ్యేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారుల నుండి మొత్తం 15 ఫిర్యాదులు స్వీకరించారు.అనంతరం పిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయం అందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడం తమ లక్ష్యమని,ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు,సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వారి వినతులను శ్రద్ధగా వినాలని,అవసరమైతే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి చట్టప్రకారం న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.దీంతో పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వాటి పరిష్కారంపై నిరంతరం సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించనున్నట్లు తెలిపారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయగలుగుతారని,వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెప్పారు.సోమవారం వచ్చిన ఫిర్యాదుల్లో



ప్రేమ పేరుతో మోసం–1,భూవివాదాలు–3,గొడవలు–4,డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వకపోవడం–1,పొలం గేట్లకు గడ్డి మందు కొట్టడం–1,ఇంటి స్థలం ఆక్రమణ–1,భర్త వేధింపులు–2,ఇతర అంశాలు–2 ఫిర్యాదులు నమోదయ్యాయి.

# మల్దకల్‌లో విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ఎన్నిక

మల్దకల్ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి): విశ్వకర్మలు సంఘటితమై అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో జోగులాంబ గద్వాల జిల్లా అడక్ కమిటీ ఆధ్వర్యంలో మల్దకల్‌లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల కన్వీనర్లు,కో–కన్వీనర్లు పాల్గొని మల్దకల్ మండలానికి నూతన విశ్వకర్మ సంఘ కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా బిజ్వారం బ్రహ్మయ్య,ప్రధాన కార్యదర్శిగా మల్దకల్ వీరేష్,కోశాధికారిగా మల్దకల్ ప్రవీణ్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా విఠలాపురం పెద్ద బ్రహ్మయ్య,సంయుక్త కార్యదర్శిగా తాటికుంట తిరుమలాచారి,గౌరవ అధ్యక్షులుగా మేకలసొంపల్లె వెంకట్రాములు ఆచారి ఎంపికయ్యారు.సలహాదారులుగా మల్దకల్ బ్రహ్మయ్యచారి,సద్దలోనిపల్లె విష్ణు ఆచారి నియమితులయ్యారు.మండల కార్యవర్గ సభ్యులుగా మల్లెందొడ్డి రవి,బిజ్వారం రమేష్,పాల్వాయి రంగాచారి,మీడియా ఇంచార్జిగా మల్దకల్ మోహన్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ,విశ్వకర్మల అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా అడక్ కమిటీ సభ్యులు డాక్టర్ భీష్మాచారి, నరసింహాచారి,సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.అలాగే విశ్వకర్మ సభ్యులు తిరుమల్, నర్సింహా,వీరయ్య,నవీన్,సర్వేష్ తదితరులు అధిక సంఖ్యలో హాజరై నూతన కమిటీని సన్మానించారు.





# సేవా భావంతో బర్త్‌డే సెలబ్రేషన్ చిన్నారులకు పండ్ల పంపిణ

అలంపూర్ డివిజన్ ఇటిక్యాల మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 06: నారాయణపేట కు సంబంధించిన వ్యక్తి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి రిషి కుమార్ యొక్క జన్మదిన సందర్భంగా రిషి కుమార్ యొక్క అభిమానులు సోమవారం ఇటిక్యాల మండలం చాగపురం గ్రామంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలో అంగన్వాడిలలో స్కూళ్లలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సావిత్రమ్మ, సర్పంచ్ ఉప సర్పంచ్ పరశురాముడు,మాజీ ఎంపిటిసి చెన్నిపాడు రాముడు వార్డు మెంబర్లు మాల లక్ష్మన్న, రామకృష్ణ,సరస్వతి, అల్లబకాసుకాసు, మస్తాన్,మతిన్,శేఖర్, పరశురాముడు,గోవర్ధన్, దేవన్న,కుర్వ కృష్ణ,గొల్ల గోవర్ధన్,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అరగంట వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో మేలు: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి): రోజుకు కనీసం అరగంట వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉండొచ్చని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని కొత్తకోట రోడ్డులో జగత్‌పల్లి గ్రామానికి చెందిన గణేష్



ఏర్పాటు చేసిన ఆధునిక "గోల్డెన్ జిమ్"ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాయామం ద్వారా డయాబెటిస్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, ఆర్థరైటిస్, క్యాన్సర్ వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. పట్టణ అభివృద్ధికి తోడ్పడేలా ఇలాంటి ఆధునిక జిమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని గణేష్‌ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, బి.కృష్ణ, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శరీరానికి ఆరోగ్యకరమైన ఆహారం అవసరం

- ఆరోగ్యకరమైన జీవనానికి ఈట్ రైట్

– వాక్నా గర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ప్రతి వ్యక్తి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించడానికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అత్యంత అవసరమని, సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా శరీరానికి కావాల్సిన శక్తి, రోగనిరోధక శక్తి పెరుగుతుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 6 తేదీ నుండి 11వ తేదీ వరకు ఆరోగ్యంపై నిర్వహించే కార్యక్రమంలో భాగంగా తొలిరోజు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి వైద్య ఆరోగ్యశాఖ, ఫుడ్ సేఫ్టీ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జెండా






ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ క్రీడా ప్రాంగణం నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ'లో భాగంగా ఈ రోజు నుండి వారం రోజులపాటు 'హెల్త్ వీక్' కార్యక్రమం..నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు తమ రోజువారీ ఆహారంలో తాజా కూరగాయలు, పండ్లు, పాలు, ధాన్యాలు మరియు ప్రోటీన్ పదార్థాలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచించారు. అధిక నూనె, ఉప్పు, చక్కెర కలిగిన ఆహారాలను తగ్గించాలని, ముఖ్యంగా యువత ఫాస్ట్ ఫుడ్ మరియు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి ఇంటివద్ద తయారైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతిరోజూ తగినంత నీరు తాగడం, సమయానికి భోజనం చేయడం, శారీరక వ్యాయామం చేయడం వంటి మంచి అలవాట్లు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు ఆరోగ్యకర ఆహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శరీరానికి శక్తిని అందించాలంటే ప్రోటీన్లు అవసరమని, ఫైబర్ మరియు ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలని, కార్బోహైడ్రేట్లు తగ్గించాలని తెలిపారు. ఆహారం ఎంత ముఖ్యమో వ్యాయామం కూడా అంతే ముఖ్యమని చెప్పారు. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాల్లో ఉత్తమంగా పనిచేసిన వారిని సత్కరించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 8న రక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా సురక్షిత ప్రసవాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఏప్రిల్ 9న ఎయిడ్స్ నియంత్రణపై 'రెడ్ రన్' ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ట్రాన్స్‌జెండర్ వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కూడా అవగాహన పెంచాలని చెప్పారు. ఏప్రిల్ 10న హోమియోపతి, ఆయుష్ దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమాలు మరియు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 11న మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని శ్రీలత, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కిట్స్‌లో క్యాంపస్‌లో
# నియామకాల వెల్లువ
### ఆరుగురు విద్యార్థులకు బహుళజాతి సంస్థలో ఉద్యోగాలు



**హసన్‌పర్తి, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి) :** వరంగల్‌లోని కాకతీయ సాంకేతిక శాస్త్రాల విద్యాసంస్థలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల కార్యక్రమంలో ఆరుగురు ఈఈఈ విభాగానికి చెందిన చివరి సంవత్సరం విద్యార్థులు బహుళజాతి సంస్థలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌కు చెందిన ఓయాసిస్ ఆటోమేషన్ టెక్నాలజీస్ సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ నియామక కార్యక్రమం విద్యార్థులకు మంచి అవకాశాలను కల్పించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, ఎంపికైన విద్యార్థులు సంవత్సరానికి నాలుగు లక్షల రూపాయల వేతనంతో కోర్ ఇంజనీర్లుగా నియమితులయ్యారని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మొత్తం తొమ్మిది శాఖల నుంచి ఇప్పటివరకు 542 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం గర్వకారణమన్నారు. కళాశాల చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ తదితరులు ఎంపికైన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. డీన్ వై. పురందర్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రముఖ సంస్థలు ప్రాంగణ నియామకాలకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు, సంభాషణ సామర్థ్యం, సమస్యల పరిష్కార దక్షతను పెంపొందించుకుని ఉన్నత వేతన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విభాగాధిపతులు, ఇతర సిబ్బంది పాల్గొని ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## హసన్‌పర్తిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హసన్‌పర్తి,ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** ప్రపంచంలోనే భార తీయ జనతా పార్టీ అత్యంత శక్తివంతమైన రాజకీయ పార్టీగా బలపడిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హసన్‌పర్తి 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ తెలిపారు. హన్మకొండ-కరీంనగర్ ప్రధాన రహదారిపై హసన్‌పర్తిలో మండల అధ్యక్షుడు మారం తిరుపతి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గురుమూర్తి శివకుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, 14 కోట్లకు పైగా సభ్యత్వంతో మహాశక్తిగా ఎదిగిన పార్టీగా పేర్కొన్నారు. కేవలం రెండు లోక్‌సభ స్థానాల నుంచి ప్రారంభమైన ఈ పార్టీ, నేడు దాదాపు 300 స్థానాలకు చేరుకుని దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నాలుగోసారి కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 66వ విభాగాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మండలి సభ్యుడు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి చెల్పూరి శంకర్, ఉపాధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, కార్యదర్శి దాది మధుసూదన్, దాట్ల సునీల్, నాయకులు గంట సత్యం, దాసరి రాజు, చకిలం రాజేశ్వరరావు, పెద్దమ్మ శ్రీనివాస్, మట్టెడ సుమన్, మారం కుమారస్వామి, శ్రీనివాస్, కందుకూరి శ్రీకాంత్, ఇమ్మడి కరుణాకర్, గొర్రె చిన్న కుమార్, కందగట్ల కుమారస్వామి, నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక బొడ్రాయి సెంటర్‌లో పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర సాంస్కృతిక విభాగం జోనల్ ఇంచార్జ్ కొల్లూరి యోగానంద్, శ్రీరాముల మురళి మనోహర్ లు ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం యోగానంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ, అభివృద్ధి, పారదర్శక పాలన, జాతీయతను ప్రధాన సిద్ధాంతాలుగా తీసుకుని ముందుకు సాగుతోందని తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా పార్టీ సాధించిన విజయాలు, ప్రజల మన్ననలు పొందిన సంక్షేమ పథకాలు, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. అదేవిధంగా పార్టీ ఆవిర్భావానికి పునాది వేసిన మహనీయ నాయకులు అటల్ బిహారీ వాజ్ పేయి, లాల్ కృష్ణ అద్వానీ, దీనదయాళ్ ఉపాధ్యాయ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ వంటి మహనీయుల త్యాగాలు, సిద్ధాంతాలు పార్టీ ఎదుగుదలకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. వారి ఆలోచనలతోనే ప్రస్తుతం దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇతర నాయకులు అమీత్ షా, యోగి లాంటివారు దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పార్టీ స్థాపన లక్ష్యాలు, సిద్ధాంతాలు ప్రతి కార్యకర్తకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే భవిష్యత్తులో మరింత విజయాలు సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ఇటీవల రాష్ట్ర సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్చార్జిగా నియమితులైన కొల్లూరి యోగానంద్ ను స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. యోగానంద నియామకంతో వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో బిజెపి పార్టీ మరింత ముందుకు పోతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీరామోజు మోహనచారి, శేర్ల అనిల్ కుమార్, డివిజన్ నాయకులు దూడ పరమేశ్వర్, మిట్టపల్లి కపిల్, బోయిని రాజు, దుబ్యాల అశోక్, మాచర్ల దీన్ దయాల్, చిన్నారావు, జనార్ధన్, మైదం సుదర్శన్, మేకల లింగమూర్తి, కొంగండి శ్రీను, ఈగ రవి, మధు, రాధిక, బేల శ్యామ్ సుందర్ మరియు స్థానిక బీజేపీ నాయకులు, వార్డు ఇన్‌చార్జీలు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజ్య రహిత సమాజమే ప్రజా పోరాటాల లక్ష్యం






### నేదునూరి జ్యోతి, మోతే లింగారెడ్డి

**హసన్‌పర్తి,మార్చి 6(ప్రజాజ్యోతి) :** సమాజంలో సహజంగా ఏర్పడిన సంపదను సమానంగా అనుభవించిన ఆదిమ సమాజం నుంచి ఆధునిక సమాజాల ఏర్పాటుతో రాజ్య వ్యవస్థ పుట్టుకొచ్చిందని, దానితోనే అణచివేత, దోపిడి, పీడన, వివక్ష, నిర్బంధాలు ప్రారంభమయ్యాయని నేదునూరి జ్యోతి, మోతే లింగారెడ్డి పేర్కొన్నారు. రాజ్య వ్యవస్థ నిర్మూలనతోనే అసమానతలకు ముగింపు పలుకుతూ రాజ్య రహిత సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని వారు స్పష్టం చేశారు. సోమవారం హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామంలో ఇంటింటికీ సామూహిక విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన నేదునూరి జ్యోతి, మోతే లింగారెడ్డి మాట్లాడుతూ పాలక వర్గాలు ప్రజలను విభజిస్తూ విద్వేషాలు పెంచడం తగదని విమర్శించారు. ప్రతి చేతికి పని, ప్రతి చేనుకు నీరు, ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయల సహాయం, ఆడపిల్లల పెళ్లికి తులం బంగారం, ఆసరా పెన్షన్లను రెట్టింపు చేయాలని కోరారు. అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్సు వెంటనే అందజేయాలని తెలిపారు. కాజీపేట రైల్వే వ్యాగన్ తయారీ కేంద్రంలో భూ నిర్వాసితులకు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, దేవాదాయ భూములపై అక్రమ కబ్జాలు జరుగుతున్నాయని, వాటి రక్షణకు భూ రక్షణ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. జయగిరి గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేదునూరి రాజమౌళి, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, గోపు బుచ్చిరెడ్డి, నాంపల్లి లక్ష్మయ్య, గడ్డం చంద్రమౌళి, నేదునూరి రామచంద్ర, కొంగంటి కుమార్, చంద్రకుమార్, రవి, యటకాల భరత్ కుమార్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల భద్రతకు నూతన గోదాం ప్రారంభం

**- ఎస్ఐఆర్ మ్యాపింగ్‌కు రాజకీయ పార్టీల సహకారం అవసరం - సీఈఓ సుదర్శన్ రెడ్డి**







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ఆధునిక సదుపాయాలతో నూతన గోదాంలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. హనుమకొండ సుబేదారి ప్రాంతంలోని రెడ్ క్రాస్ సమీపంలో ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాల భద్రపరిచే గోదాంను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి గోదాంను ప్రారంభించిన అనంతరం నిల్వ గదులను పరిశీలించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి భవన ప్రాంగణంలో మొక్కలు నాటారు. తదనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ గోదాం నిర్మాణం ఈవీఎంలను సురక్షితంగా నిల్వ చేయడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 24 గంటల భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు వంటి అన్ని చర్యలు అమల్లో ఉంటాయని చెప్పారు. గోదాంను ఓపెన్ చేసే ప్రతి సందర్భంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే ప్రక్రియ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ముందుగా పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల వివరాల మ్యాపింగ్ చేపడతామని చెప్పారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం కీలకమని పేర్కొన్నారు. ప్రతి పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లను (బీఎల్ఏలు) నియమించి, స్థానిక స్థాయిలో సమాచారాన్ని సరిచూసి అధికారులకు తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, గోదాంలో సీసీటీవీ, ఫైర్ సేఫ్టీ వంటి అన్ని భద్రతా ప్రమాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎనుమాముల మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఈవీఎంలను కొత్త గోదాంనకు పటిష్ట భద్రత మధ్య తరలించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించాలని కోరారు. కార్యక్రమం అనంతరం సుదర్శన్ రెడ్డి, బీహార్ అదనపు సీఈఓ ప్రశాంత్ కుమార్‌లను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా భారతీయ జనతా పార్టీ
# 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం మనందరికీ ఎంతో గర్వకారణమైన రోజు ఏప్రిల్ 06, 1980 న వికసించిన కమలం నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది ఈ శుభ సందర్భంగా మీ అందరికీ బిజెపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పార్టీ పునాదుల మరింత చరిత్ర మన పార్టీ కేవలం అధికారం కోసం పుట్టినది కాదు దేశసేవ కోసం భారతీయ సంస్కృతిని కాపాడటం కోసం పుట్టినది శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన భారతీయ జన సంఘ సిద్ధాంతాలతో ప్రారంభమై అటల్ బిహారి వాజ్పేయి మరియు ఎల్ కె అద్వానీ నాయకత్వంలో 1980లో బిజెపిగా రూపుదిద్దుకుంది. అప్పట్లో కేవలం 2 ఎంపీ స్థానాలతో ప్రారంభమైన మన ప్రయాణం నేడు దేశవ్యాప్తంగా తిరుగులేని శక్తిగా ఎదిగింది.

**సిద్ధాంతం-అంత్యోదయ :** దీన్ దయల్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతమైన మన మార్గదర్శి అంటే సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనేదే మన లక్ష్యం సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ అనే నినాదంతో ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ప్రగతి పతములో నడిపిస్తున్నారు.


**చారిత్రాత్మక విజయాలు :** గత కొన్నేళ్లుగా బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రను మార్చేశాయి. ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీరును దేశంతో పూర్తిగా అనుసంధానం చేయడం అయోధ్యలో భవ్యమైన రామ మందిర నిర్మాణం డిజిటల్ ఇండియా స్వేచ్ఛ భారత్ వంటి పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కార్యకర్తలే మన బలం. ఏ పార్టీకైనా కార్యకర్తలే వెన్నెముక భావజాలం పట్ల అంకితభావంతో ఎండనక వాననక దేశం కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితం.



పార్టీ ఆదేశాలను పాటిస్తూ పేద ప్రజల గొంతుకగా మనం నిలవాలి ముగింపు: దేశం మొదట పార్టీ తర్వాత స్వార్థం చివర అనే సంకల్పంతో మనం ముందుకు సాగుదాం బలమైన, సురక్షితమైన భారత నిర్మాణంలో మన వంతు పాత్ర పోషిద్దాం భారత్ మాతాకీ జై. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యదర్శి ఎర్ర గొల్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మాజీ మండల అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి, సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, జనగాని క్రిష్టయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, పల్లెపాటి మధుకర్, ఠాగూర్ శ్యామ్ సింగ్, చదిరం రాకేష్, తక్కల్లపల్లి సంపత్ రావు, అంబీర్ శ్రీనివాస్, కోడెం రమేష్, పెరుగు మధు, కొమ్మిడి నిరంజన్ రెడ్డి, సింగన బోయిన రాజు, చిర్ర శ్రీనివాస్, మాచర్ల తిరుపతి, కొలిపాక శ్రీను, మంతుర్తి సమ్మయ్య, సాతూరి ప్రభాకర్, సంపత్ రావు, మధు, అల్లి కుమార్, చేరాల రంజిత్, హింగే దేవరావు, శ్రీనివాస్, బాబు, గొర్రె అరవింద్, పంద్రాల రాజయ్య, పోలు బిక్షపతి, మన్నుర్తి తిరుపతి, గొర్రె ప్రవీణ్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# దళారుల దందాకు బ్రేక్.. ప్రభుత్వ కేంద్రాల్లోనే పంట అమ్మండి







- రూ.2400 మద్దతు ధరతో రైతులకు గుడ్ న్యూస్
- రైతు సంక్షేమంపై ఫోకస్.. కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక అడుగు!
- రైతే రాజు.. గిట్టుబాటు ధరే లక్ష్యం.. పర్వతగిరిలో కొనుగోలు కేంద్రాల ప్రారంభించిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

**పర్వతగిరి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** రైతులకు తమ పంటకు సరైన ధర లభించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. వరంగల్ జిల్లా మార్క్‌ఫెడ్ సహకారంతో పర్వతగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో మరియు ఏనుగల్లు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రైతుల పట్ల అనుకూల దృక్పథంతో పనిచేస్తోందని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించిన ఆయన, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించాలని కోరారు. ఈ కేంద్రాల్లో మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.2400 కనీస మద్దతు ధర అందుబాటులో ఉంటుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పంట తూకం, చెల్లింపులు తదితర ప్రక్రియల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులకు సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రైతు కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడం, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, వ్యవసాయానికి అనుకూల విధానాలు అమలు చేయడం ద్వారా రైతును రాజుగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**పరకాల, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకుడు డా. సిరంగి సంతోష్ కుమార్ హాజరయ్యారు. శక్తి స్థల్ (మార్కెట్ రోడ్) వద్ద కూడా జెండా ఆవిష్కరణ చేశారు. పరకాల రూరల్ మండలం నాగారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బీజేపీ కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ డా. పెసరు విజయచందర్ రెడ్డి విచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మంగపేట ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి:** రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందజేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంగపేట లోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు రూ:9,07,500/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జెండావిష్కరణ**



**రాయపర్తి ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి :** భారతీయ జనతాపార్టీ (బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాయపర్తి మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక 172వ బూతులో ఏర్పాటు చేసిన బీజేపీ జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూనె అనిల్ మాట్లాడుతూ ఎందరో కార్యకర్తల, నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై, ఏకాత్మతా మానవతా వాదం, అంత్యోదయ సిద్ధాంతాలు ఆలంబనగా, క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష, అంకిత భావానికి, ప్రతిరూపమై, దేశాభివృద్ధి మంత్రంలో నిరంతరం నిమగ్నమై నేడు ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ కార్యకర్తలుగా అందరికీ గర్వ కారణం అని,నవ భారత నిర్మాణం లో ప్రతీ ఒక్కరూ విధిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వాజ్ పాయ్, అద్వానీ ల చేతిలో పురుడు పోసుకున్న బీజేపీ నేడు నరేంద్ర మోడీ,అమిత్ షా ల సమర్థవంతమైన నాయకత్వం లో దేశంలో మూడోసారి అధికారంలో కొనసాగుతూ ఇరవై రెండు రాష్ట్రాల్లో బీజేపీ తన మిత్ర పక్షాలతో అధికారంలో కొనసాగుతూ రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సర్వ శక్తులు ఒడ్డి కృషి చేస్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వడ్లకొండ రవి,కన్నెకంటి కృష్ణా రెడ్డి గడ్డం నరేందర్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ సీనియర్ నాయకులు రావుల అనిల్ మునుగోటి వెంకన్న మైస మహేందర్ భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ జిల్లా యువ మోర్చా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్ మండల ప్రధాన కార్యదర్శి మందపురి రాజు మండల కార్యదర్శి మందపురి రాజశేఖర్ యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ రాయపర్తి 8వ వార్డు మెంబర్ నూనె అనూష యువ మోర్చా నాయకులు రసాల రాకేష్ మండల కార్యదర్శి జక్కుల సందీప్ యాదవ్ యువమోర్చా నాయకులు సిద్ధు రాకేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబనికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తెట్టె కుంట తండా గ్రామంలో సోమవారం బానోత్ హరి ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.

# ప్రజా పోరాటాల పార్టీ సిపిఐని ఆదరించండి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి): నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాట నిర్వహిస్తున్న సిపిఐని ఆదరించి చేయూతనివ్వాలని,ప్రజా పోరాటాలను మరింత బలోపేతం చేయడానికి సిపిఐ ని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక సహకారం అందించి ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తోడ్పాటు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధూళిపాల ధనుంజయ నాయుడు,జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలో 21,38 వార్డులలో ఇంటింటా సిపిఐ ప్రచార కార్యక్రమంలో




పాల్గొని వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టడానికి చేపడుతున్నామన్నారు.ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సాధక బాధకాలను స్వయంగా అడిగి తెలుసుకుంటారని అన్నారు.ముఖ్యంగా ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు.దీంతో ప్రజలు హామీలపై అగ్రహంతో ఉన్నారన్నారు.స్థానిక సమస్యలపై త్వరలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు రేగటి లింగయ్య,ఎండి పాషా,ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఏదైనా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నేరుగా కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలి

అనంతగిరి ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి): అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తహసిల్దార్ హిమబిందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని, మధ్యవర్తుల ద్వారా నష్టపోకుండా నేరుగా ధాన్యం విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం రైతులకు లాభం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నట్లు





తెలిపారు. కేంద్రంలో ధాన్యం తూకం, చెల్లింపుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏవో దేవపంగు ప్రసాద్, సర్పంచ్ కంటూ లాజర్, ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనగాల వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ గాదె వెంకన్న, సీఈఓ ఉయ్యాల నాగేశ్వరరావు, నాయకులు గింజుపల్లి సురేష్, సిబ్బంది వీరయ్య, మాధవి తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి: మహిళల ధర్నా

మోత్కూరు, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయం ముందు బెల్ట్ షాపు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకో



వాలంటూ మహిళలు ధర్నాకు దిగారు. గుండాల మండల కేంద్రానికి చెందిన మహిళలు విద్యార్థి రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తూ, మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు కష్టపడకుండా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మద్యానికి బానిసలుగా మారుస్తున్నారని ఆరోపించారు. దీంతో తమ కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, భర్తలు మరియు పిల్లల జీవితం ప్రమాదంలో పడుతోందని తెలిపారు. ఇంకా, కుటుంబాలు కష్టపడి సంపాదించిన డబ్బు మొత్తం బెల్ట్ షాపులకు వెళ్తోందని, దీనివల్ల ఆర్థికంగా మరియు సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠినాతి కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఎక్సైజ్ అధికారులను కోరారు. ఈ ధర్నాతో ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. అధికారులు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# ఎస్సారెస్పీ నీళ్లు ఏప్రిల్ నెలాఖరు వరకు ఇవ్వాలి

## యాసంగి రైతు భరోసా ఒకేసారి ఇవ్వాలి.. రైతు బీమా అమలు చేయాలి

## కాంగ్రెస్ పాలనను ఎండగడుతూ ఫ్లెక్సీ ధరించి ప్రదర్శన చేసిన సీతయ్య

తుంగతుర్తి, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి): ఆయకట్టు రైతుల పంటలు కాపాడేవిధంగా ఈ నెలాఖరు



వరకు ఎస్సారెస్పీ నీళ్లు విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణుల తో నిరసన తెలియచేస్తూ రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ...యాసంగి రైతు భరోసా తో పాటు రైతు బీమా అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఎస్సారెస్పీ ద్వారా కాలువ నీళ్ళను బందు చేయడం వలన దాదాపు ఇరవై శాతం పంటలు నిండు పొట్ట దశలో ఎండిపోయి ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ప్రభుత్వ అధికారులకు తెలియ జేసినప్పటికీ కలెక్టర్ సైతం ఇప్పటివరకు స్పందించ లేదని అన్నారు. ఎమ్మెల్యే మందుల సామెల్ వెంటనే జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు.. రైతాంగం సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన శాస్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,మండల నాయకులు గుండగాని దుర్గయ్య, గాజుల యాదగిరి, మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు తునికి లక్ష్మి,సర్పంచ్ లు మనోజ్, తప్పట్ల ఎల్లయ్య, కర్ణాకర్, మాజీ ఎంపీటీసీ నరేష్ నాయక్,మాజీ సర్పంచ్ విరోజీ నాయక్,తడకమళ్ళ రవి కుమార్,నాగమల్లు, మహేందర్,భాస్కర్, సైదులు,క్రాంతి,జాని, ధర్మానాయక్, బిక్షం,సూరయ్య,వీరన్న,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి బలైన బాల్యం

**భద్రత లేక ప్రాథమిక పాఠశాలలో ప్రమాదం**

**ప్రహరి గోడ పునాదిలో పడి 1వ తరగతి విద్యార్థికి తీవ్ర గాయాలు**

**కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

మోత్కూరు ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజీపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఓ చిన్నారి విద్యార్థి తీవ్రంగా గాయపడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల ప్రకారం, పాఠశాలలో ప్రహరి గోడ నిర్మాణం కోసం కొన్ని రోజుల క్రితం పునాది తవ్వి అలాగే వదిలేశారు. ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో పాఠశాల



ఆవరణ ప్రమాదకరంగా మారింది. ఈ క్రమంలో, పాఠశాలలో చదువుతున్న ఒకటవ తరగతి విద్యార్థి ఆడుకుంటూ పునాది గుంతలో పడిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన ఉపాధ్యాయులు, స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన విద్యార్థిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. గ్రామస్థుల ఆరోపణల ప్రకారం, ప్రహరి గోడ నిర్మాణ పనులను ప్రారంభించిన కాంట్రాక్టర్లు పనులను మధ్యలోనే నిలిపివేసి, తవ్విన గుంతలను అలాగే వదిలేసి వెళ్లిపోయారని తెలిపారు. కనీస భద్రతా ఏర్పాట్లు చేయకపో



వడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గాయపడిన విద్యార్థికి పాఠశాల పరిసరాల్లో భద్రతా చర్యలు చేపట్టి, ప్రహరి గోడ నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను కోరుతున్నారు. విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జాతి గౌరవం,దేశసేవ ధ్యేయంగా బిజెపి పనిచేస్తుంది

## రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్

మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ): దేశ సేవయే ధ్యేయంగా, భరత జాతి గౌరవాన్ని కాపాడే సంకల్పంతో, ఎందరో మహనీయులను దేశానికి అందించిన, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ



అని బిజెపి అసెంబ్లీ కన్వీనర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావు అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిర్యాల గూడ పార్టీ కార్యాలయం లో పార్టీ జెండాను ఎగురవేశాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి దిక్సుచిగా భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టిన ఘనత బీజేపీ నరేంద్రమోదీ పాలన ఉందన్నారు.21రాష్ట్రాలలో అధికారం లో ప్రజా ఆమోద ప్రభుత్వాలను నడుపుతూ డబల్ ఇంజన్ సర్కార్ ను ఏర్పాటు చేసిన ఘనత బిజెపిది అన్నారు. గత యూపీఏ , కాంగ్రెస్ ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని 13 సంవత్స రాలలో చేసి చూపించిన ఘనత బీజేపీ ప్రభుత్వం ది అని అన్నారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టి ప్రజలకు నిజమైన అంత్యోదయ పలాలను అందిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సజ్జల నాగిరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి కన్మాన్తరెడ్డి అశోక్,తల్లం అశోక్,తుమ్మలపల్లి హనుమంత్, చిలుకూరి శ్యామ్,ఎడ్ల రమేష్, లక్ష్మారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శిలు భాషిపాక శంకర్, కొంగరి నాగరాజు, కంచుకోమ్ముల వేణు, శృతి,చిలుకూరి వెంకటేశ్వర్లు,మట్టారెడ్డి, అశోక్,దుండిగాల కృష్ణ, బంటు సోమయ్య, రవికుమార్,జ్యోతి, శివయ్య లు పాల్గొన్నారు.

# పెనుయేలు సంస్థ సామాజిక కార్యక్రమాలు అభినందనీయం

## మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

కోదాడ టౌన్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి): కోదాడ నియోజకవర్గంలోనే అతి పెద్ద క్రైస్తవ సంస్థ పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వారు చేస్తున్న సామాజిక



కార్యక్రమాలు అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. కోదాడలోని పురమ రంగారావు ఫంక్షన్ హాల్ లో ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం రాత్రి నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్లకు



ఆత్మీయ సన్మాన సభలో పాల్గొని మాట్లాడారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకొని పెనుయేలు సంస్థ వారు నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, మునిసిపల్ కౌన్సిలర్ లను పెనుయేలు సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం. రాజేష్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందరికీ ఈస్టర్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేస్తూ ఎం. రాజేష్ వారిని ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈస్టర్ పండుగ యొక్క గొప్పతనాన్ని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు సంస్థ వ్యవస్థాపకులు ఆర్చి బిషప్ జె. సుదర్శనం, అధ్యక్షులు బిషప్ జె జె సామ్యూల్ సన్, కోదాడ పట్టణానికి చెందిన బిషప్ డా కె జోసెఫ్, బిషప్ సీ.హెచ్. లూకా కుమార్, బిషప్ జి.ఆర్. అబ్రహాం, ఎం. రాముజెకర్యా, జె. దానియేలు, పెనుయేలు సంస్థలోని పాస్టర్లు, క్రైస్తవులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రంథాలయ చైర్మన్‌కు ఘన సన్మానం

మోత్కూరు ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో స్థానిక శ్రీ రామలింగేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరికి ఘన సన్మానం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మత్స్యగిరిని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గ్రంథాలయ అభివృద్ధికి మత్స్యగిరి చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బయ్యని రాజు, బుర్ర కృష్ణ, బందెల రవి, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నాంపల్లి,ఏప్రిల్,06(ప్రజాజ్యోతి): మండలంలోని దామెర గ్రామంలో సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇద్దరు లబ్ధిదారులకు రూ.68,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు



దామెరకు చెందిన బచ్చనబోయిన రజితకు రూ. 25,500, మండల వెంకటమ్మ కు రూ. 43,000 చెక్కులను అందజేశారు.ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిది గొప్ప భరోసా ఇస్తుందని అన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దామెర యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కో ఆప్షన్ సభ్యులు బత్తుల వెంకటయ్య, బచ్చనబోయిన రవి నాగేష్ , దామర వెంకన్న, మండల విజయ్, యాదగిరి, వార్డు సభ్యులు దాసరి లక్ష్మణ్, శంకరయ్య, ఉడుత బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం నాయకురాలు విజయ మృతి

నడిగూడెం,ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలం రత్నవరం గ్రామం సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కన్నెబోయిన సైదయ్య భార్య, ఐద్వా నాయకురాలు విజయ సోమవారం గుండెపోటుతోచనిపోవడం



జరిగింది. రేపు ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయనీ, కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతి పట్ల సిపిఎం మండల కమిటీ, ప్రజా సంఘాల నాయకులు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కిషోర్ ,శ్రీనివాస్, ఆంజనేయులు, హనుమయ్య, వంశీ ,సుధాకర్ రెడ్డి ,సీతారామరెడ్డి, శేఖర్ రెడ్డి , కృష్ణయ్య,పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఆమె మృతి పార్టీ ప్రజాసంఘాలకు తీరని లోటు అన్నారు.

# దోనూరు లక్ష్మమ్మ ఆశయాలను సాధిద్దాం

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి) : సిపిఎం నాయకురాలు దోనూరు లక్ష్మమ్మ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకువెళ్లాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ మాజీ సర్పంచ్ సిపిఎం ఉద్యమకారుడు



దోనూరు రత్నారెడ్డి సతీమణి లక్ష్మమ్మ సోమవారం మృతి చెందారు. ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి జహంగీర్ తోపాటు పలువురు నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భార్య భర్తలు దోనూరు రత్నారెడ్డి లక్ష్మమ్మను సిపిఎం పార్టీలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించారు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో, రైతు కూలీల సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో ముందున్నారని తెలిపారు. అనేక ఉద్యమాలను నిర్వహించిన చరిత్ర వారికి ఉందన్నారు. ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీని పటిష్టం చేయడంలో రత్నారెడ్డి లక్ష్మమ్మల పాత్ర మరువలేదని కొనియాడారు. ఆమె ఆశ యాలను ముందుకు తీసుకువెళ్లడానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్య డు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి దూడ యాదిరెడ్డి, నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, దోనూరు నర్సిరెడ్డి, దొంతగోని పెద్దలు, రైతు సంఘం మండల కార్యదర్శి కొమ్ము మల్లేశం, కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరప్ప, ఉపసర్పంచ్ రాచకొండ సాలమ్మ, సిపిఎం నాయకులు రాచకొండ కృష్ణ, ఉడత గాలయ్య, రొమ్ముల వెంకటేష్ ,రొమ్ముల సత్తయ్య, అనంతుల నరసింహ, గాజుల అంజయ్య, శివ శెట్టి లాలయ్య ,గణం సత్తయ్య, నీళ్ల అంజయ్య, లక్ష్మారెడ్డి, శేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంగారం తండాలో గ్రామ అభివృద్ధికి
# నూతన అడుగు పంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి)** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఈరోజు గ్రామ అభివృద్ధికి కీలకమైన కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుడుతూ . శు భారంభ కార్యక్రమంగా ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ ఉపసర్పంచ్ ధూమ. ఆర్ఐ కిషన్ ఎఇ పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ వాడు నెంబర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు వారి ఆధ్వర్యంలో ఈ శుభకార్యం నిర్వహించబడింది. గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు పరిపాలన సేవలు మరింత అనుభవంగా అందుబాటులోకి వస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ భవనం గ్రామాభివృద్ధికి తోడ్పడే ముఖ్యమైన కేంద్రంగా తెలుస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమనుషులు తాజుద్దీన్. మేదరి గోవర్ధన్. మాజీ సర్పంచ్ బలరాం. సయాజి. టెంట్ హౌస్ చందు. కారోబార్ శీను. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

## అకాల వర్షం - వడగండ్లతో
# సిరికొండలో పంటలకు భారీ నష్టం



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 6 (ప్రజాజ్యోతి)** సిరికొండ మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం, వడగండ్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరి సహా పలు పంటలు దెబ్బతిని రైతులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారి టి. నర్సయ్య పర్యవేక్షణలో నష్టం వివరాలను సేకరించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం తాటిపల్లి గ్రామంలో 700 ఎకరాలు, సీమన్‌పల్లి 50 ఎకరాలు, పందిమడుగు 60 ఎకరాలు, పెద్ద వాల్గోట్ 190 ఎకరాలు, కొండూరు 180 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. మొత్తంగా సుమారు 1180 ఎకరాలకు పైగా నష్టం జరిగినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, ప్రతి రైతు వారీగా నష్టాన్ని నమోదు చేసి పూర్తి నివేదికను పై అధికారులకు పంపిస్తామని తెలిపారు. రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నిఖిల్, తాటిపల్లి సర్పంచ్ షీలా, ఉప సర్పంచ్ దేవేందర్, సీమన్‌పల్లి సర్పంచ్ నర్సయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

## అక్రమ మొరం తవ్వకాలపై
# పోలీసుల మెరుపుదాడి: వాహనాల స్వాధీనం




**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 6 (ప్రజా జ్యోతి )** నిజామాబాద్‌లో అక్రమ మొరం తవ్వకాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం మెరుపుదాడి నిర్వహించింది. నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుగుట్ట వెనుక భాగంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయనే సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తవ్వకాలకు వినియోగిస్తున్న 3 టిప్పర్లు, 2 జేసీబీ యంత్రాలు, 1 ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి చర్యల కోసం నందిపేట్ ఎస్సైకి అప్పగించినట్లు అధికారులు తెలిపారు. అక్రమ తవ్వకాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## మూషీర్‌నగర్‌లో పరామర్శలు
## బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన
# డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి




**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 6 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం మూషీర్‌నగర్ గ్రామంలో ఇటీవల మరణించిన పిపావత్ మాలన్ బాయి కుటుంబాన్ని డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పిపావత్ నరేష్, జగన్, సురేష్‌లను కలుసుకుని వారికి మనుధైర్యం నింపి అండగా ఉంటామని చెప్పారు. అలాగే అదే గ్రామానికి చెందిన బట్టు హరియా నాయక్ మరణించిన విషయం తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులు బట్టు కృష్ణ, బట్టు అంజి మరియు ఇతరులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ సర్పంచ్ నీరేటి మానస శ్రీధర్, గడ్కోలు గ్రామ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, మూషీర్‌నగర్ ఉప సర్పంచ్ ధోని మోహన్, యువ నాయకుడు కిషోర్ గౌడ్, పాపా గంగారెడ్డి, మూషీర్‌నగర్ మాజీ ఎంపీటీసీ బట్టు నౌసిలాల్, మాజీ సర్పంచ్ దరియా నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ మలావత్ గజన్ లాల్, తండా సర్పంచ్ మలావత్ శోభ జీవన్ నాయక్, కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌస్, ఆకుల జగన్, అఖిల్, జె. భాస్కర్ రెడ్డి, సామేలు, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిలింగేశ్వరా ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్6(ప్రజాజ్యోతి):** త్రిలింగేశ్వరా ఆలయ అభివృద్ధికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సోదరి శోభ రూ.ఒక లక్ష విరాళన్నిఅందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే తల్లితండ్రులైన వజ్రమ్మ రాజేశ్వరరావు దంపతులు ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి రూ. 1లక్ష నగదును ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే ఆ బోలా శంకరుడు వెలిసిన ఇంతటి మహిమాన్విత దేవాలయం,సందర్శించడం చాలా సంతోషంగా ఉందని,ఆలయ అభివృద్ధిలో తమ వంతు పాత్ర కూడా పోషిస్తామని,ఈ ఆలయం విశ్వవ్యాప్తం చేసేందుకు తమ వంతుగా సహకరిస్తామని ఆలయ కమిటీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమ యాదగౌడ్,ఉపసర్పంచ్ అభిషేక్,ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు,కోశాధికారి రమేష్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంట మిగులు కాల్చడం కాదు..
# సారవంతమైన నేలకై కొత్త మార్గం




**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 6 (ప్రజా జ్యోతి )** సిరికొండ మండలం కొండూరు గ్రామానికి చెందిన రైతు లింభారెడ్డి వినూత్న వ్యవసాయ విధానంతో ఆదర్శంగా నిలుస్తున్నారు. వరి కోత అనంతరం మిగిలే పంట అవశేషాలను కాల్చడం ఆనవాయితీగా కొనసాగుతున్న ఈ కాలంలో, ఆయన మాత్రం పర్యావరణానికి హాని కలగకుండా కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల గాలిలో కార్బన్ డయాక్సైడ్ పెరిగి వాతావరణ కాలుష్యం అధికమవుతుంది. అంతేకాకుండా భూమికి సారాన్ని అందించే నత్తలు, సూక్ష్మజీవులు నశించే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో లింభారెడ్డి పొలంలో నీరు పెట్టి అవశేషాలను నానబెట్టి, అనంతరం ట్రాక్టర్‌తో దున్ని నేలలో కలిపే విధానాన్ని అనుసరిస్తున్నారు. ఈ పద్ధతితో అవశేషాలు సహజ ఎరువులుగా మారి నేల సారవంతం పెరుగుతుందని, భవిష్యత్ పంటలకు మంచి దిగుబడులు సాధ్యమవుతాయని ఆయన చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఖర్చులు తగ్గించే ఈ విధానం రైతులకు ఉపయోగకరమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి రైతుల ఆవిష్కరణలు వ్యవసాయంలో సుస్థిర మార్పులకు నాంది పలుకుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

## ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారం..
# ప్రజలకు చేరువవుతున్న పోలీస్ శాఖ






**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 6 (ప్రజా జ్యోతి )** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 32 ఫిర్యాదు దారుల సమస్యలను ఆయన స్వయంగా విన్నారు. ఈ సందర్భంగా అందిన అర్జీలను పరిశీలించి, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు, సీఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. ప్రతి ఫిర్యాదును చట్టప్రకారం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు నిర్భయంగా, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత చేరువ కావడం పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరిస్తున్నామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

## ప్రతి కార్యకర్త కంకణ బద్ధుడై
# పార్టీని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలి

– బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్6(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధుడై పార్టీని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలని నాగిరెడ్డిపేట బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో మండల నాయకులతో కలిసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించి,పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలతో ఏర్పడిందని,ఏకాత్మక మానవతా సిద్ధాంతానికి కట్టుబడి అంత్యోదయ చిట్టచివరి వ్యక్తికి ప్రతిఫలాలు అందాలనే ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ అలాగే నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని అని అన్నారు, నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్,సెల్ఫ్ లాస్ట్,అనే సిద్ధాంతంతో పార్టీ ఆవిర్భవించడం జరిగిందని, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ,శ్యామ ప్రసాద్ ముఖర్జీ, అటల్ బిహారి వాజ్ పై,లాల్ కృష్ణ అద్వానీ యొక్క ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధుడై పార్టీని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు,మాజీ ఎంపీటీసీ బోయిని బాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి మేకల కిషన్,నాయకులు మీరాతాయి, గోపాల్ అంజయ్య సిద్ధి రాములు, రాజు, యాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దామరంచ గ్రామం సర్పంచ్
# ఆధ్వర్యంలో ఘనంగా కుస్తీ పోటీలు

– పోరా హోరీగా జరిగిన మల్లయోధుల మహా పోటీలు: సర్పంచ్ బోయిని శంకర్

**బాన్సువాడ ఆర్సి, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** బీర్కూరు మండలంలోని దామరంచ గ్రామంలో సర్పంచ్ బోయిని శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రాంతం నలుమూలల నుండి వచ్చిన మల్లయోధులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ హోరా హోరీగా తలపడ్డారు. ఈ సారి కుస్తి పోటీలలో అడ పిల్లలు పాల్గొనడం ఆకర్షణ నిలిచింది. ఈ పోటీలను వీక్షించడానికి గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి పోటీ ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను అలరించింది. విజేతలకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. గ్రామంలో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మాజీ ఎంపీపీ రఘు, మాజీ ఎంపిటిసి సందీప్ పటేల్, తోట నారాయణ, వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, షేక్ హైమద్ ,వార్డ్ మెంబర్ లక్ష్మణ్, మండల వైస్ ప్రెసిడెంట్ గోండ్ల శీను, స్థానిక నాయకులు, యువకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# ప్రజావాణికి 154 దరఖాస్తులు



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 06. (ప్రజాజ్యోతి)** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజవాణి కార్యక్రమం లో కలెక్టరేట్ లోని సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన ప్రజవాణి లో 154 దరఖాస్తు లు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఆయా శాఖల కు సంబందించిన దరఖాస్తు లు సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని అన్నారు.

# పేరుకే ప్రజావాణి.. అధికారులు గైర్హాజరు!

**రాజంపేట ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమం లక్ష్యం క్రమంగా నీరుగారుతోంది. నిబంధనల ప్రకారం వివిధ శాఖలకు చెందిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, కనీస సంఖ్యలో కూడా అధికారులు హాజరు కాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పలువురు అధికారులు ఆలస్యంగా హాజరయ్యారు. ముఖ్యంగా రాజంపేట మండల కేంద్రంలో విధులు నిర్వర్తించాల్సిన అధికారులు స్థానికంగా లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అధికారులు తమకు కేటాయించిన మండలాల్లోనే నివసిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలి. అయితే, కామారెడ్డి జిల్లా కేంద్రంలో నివసిస్తున్న కొంతమంది అధికారులు మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి కూడా ఉదయం 11.00 గంటల తర్వాత మాత్రమే హాజరైనట్లు సమాచారం. ఈ నిర్లక్ష్య వైఖరి ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోంది. ప్రజావాణి కార్యక్రమం పట్ల అధికారులు బాధ్యతగా వ్యవహరించి, సమయపాలన పాటిస్తూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## సర్పంచ్ బోయిని శంకర్
# ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**బాన్స్వాడ ఆర్ సి ఎప్రిల్ 06 ప్రజా జ్యోతి** బీర్కూరు మండలం దామరంచ గ్రామంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ బోయిన శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ సవాయిసింగ్ ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రయాణికులకు చల్లని తాగునీరు, మజ్జిగ వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సవాయిసింగ్ మాట్లాడుతూ... వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో బాటసారులు, కూలీలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో చలివేంద్రాల ఏర్పాటు ఎంతో అవసరమని, ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించే ఈ సేవలు అభినందనీయమని అన్నారు. సమాజంలో సేవా భావంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పరస్పర సహకారం పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ బోయిన శంకర్ మాట్లాడుతూ.. వేసవి కాలం మొత్తం చలివేంద్రాన్ని నిరంతరం నిర్వహిస్తూ ప్రజలకు చల్లని నీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్థుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ యమ రాములు, మాజీ ఎంపీపీ రఘు, మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్, తోట లక్ష్మీనారాయణ, వెంకట్ రెడ్డి, అహ్మద్, వార్డు సభ్యుడు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గోండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య జీవనశైలి వల్ల దీర్ఘాయువు

## – జిల్లా కలెక్టర్ హైమావతి






సిద్దిపేట, ఏప్రిల్ 6, (ప్రజా జ్యోతి): ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని పాటించడం ద్వారా దీర్ఘాయువును పొందవచ్చని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమంలో సోమవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈట్ రైట్ నినాదంతో విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను సందర్శించి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి వారం ఒక ప్రత్యేక అంశంపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వారం ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఆహారమే ఆరోగ్యం కాబట్టి ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. భారతీయ వైద్య విధానంలో ఆయుర్వేదానికి ప్రత్యేక స్థానం ఉందని, ఇతర వైద్య విధానాలతో పాటు ఆయుర్వేదాన్ని కూడా అనుసరించాలని సూచించారు. సహజమైన, స్థానికంగా లభించే తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. మార్కెట్‌లో కొనుగోలు చేసిన పండ్లు, కూరగాయలను ఉప్పునీటితో శుభ్రం చేసి వినియోగించాలని సూచించారు. మందులు వైద్యుల సూచన మేరకే వాడాలని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ధన్‌రాజ్ మాట్లాడుతూ, సరైన పోషకాహారం లోపంతో దేశంలో సుమారు 50 శాతం మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. ప్రతి మహిళ హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకోవాలని, ఇంటి ఆహారాన్నే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ, అధికంగా ఉప్పు, నూనె, చక్కెర తీసుకోవడం వల్ల ఊబకాయం, గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. తినే పదార్థాలపై ఎక్స్పైరీ తేదీ తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ, కిషోర బాలికలు భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన మహిళలుగా ఎదగాలంటే ఈ దశలోనే పౌష్టికాహారం అవసరమని తెలిపారు. గర్భిణులు, చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.

## ఘనంగా భాజపా ఆవిర్భావ వేడుకలు



చిన్నకోదూరు, ఎప్రిల్06,(ప్రజా జ్యోతి):–భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిన్నకోదూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సురగోని శేఖర్ గౌడ్ ఆదేశానుసారం మండల ప్రధాన కార్యదర్శి అక్కి సంతోష్ కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశాభివృద్ధి, జాతీయత, ప్రజాసేవ లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాతంగి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బసవరాజు మహేష్ ,మదూరి రవి,విష్ణుమూర్తి తదితరులున్నారు.

# చలివేంద్రం ప్రారంభం




సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 06,(ప్రజా జ్యోతి) : తీవ్ర ఎండల్లో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం గొప్ప సేవా కార్యక్రమమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని డీసీసీ నాయకుడు షాబుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు, కార్మికులు, వృద్ధులకు చలివేంద్రం ఉపయుక్తమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి , కాలీముద్దీన్ అహ్మద్ , డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి , మేరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట



సిద్దిపేట, ఏప్రిల్ 06,(ప్రజాజ్యోతి) : పట్టణ అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ ప్రాధాన్యత ఇస్తోందని మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు తెలిపారు. పట్టణంలోని రెండవ వార్డు నర్సాపూర్ ప్రాంతంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ నాయిని చంద్రంతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధి ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. నర్సాపూర్ ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణంతో కాలానుగుణంగా ఎదురయ్యే ఇబ్బందులు తగ్గి, స్థానికులకు ప్రయాణ సౌలభ్యం మెరుగుపడుతుందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, మాజీ కౌన్సిలర్ బండారి నర్సింలు, బీఆర్‌ఎస్ నాయకులు కోరే ఎల్లయ్య, బెల్లె రాములు, సురేష్ గౌడ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే అభివృద్ధి, సంక్షేమం




సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 06,(ప్రజాజ్యోతి) : అభివృద్ధి, సంక్షేమం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశమే ప్రథమం అనే లక్ష్యంతో పనిచేసే కార్యకర్తలు బీజేపీ ప్రత్యేకత అని తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తోందన్నారు. ప్రపంచంలో యుద్ధ పరిస్థితులు ఉన్నప్పటికీ దేశం స్థిరంగా ముందుకు సాగుతుందని, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కరోనా కాలం నుండి పేదలకు ఉచిత రేషన్ బియ్యం అందించడం కేంద్ర ప్రభుత్వ ముఖ్య నిర్ణయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం ఐక్య పోరాటాల పిలుపు




సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి): రణదీవే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ఐక్య పోరాటాలు కొనసాగించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. భారత కార్మిక ఉద్యమాల్లో ప్రముఖ నాయకుడు బీటి రణదీవే వర్ధంతి సందర్భంగా సిఐటియు కార్యాలయంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, రైతు వర్గాల సమస్యల పరిష్కారానికి ఆయన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల కనకయ్య ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రారెడ్డి ఎలక్ట్రిసిటీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ర్యాకం అశోక్ యూనియన్ నాయకులు కనకరాజు, విష్ణువర్ధన్ యూనియన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

### – త్వరలోనే పెండింగ్ కాల్వల పనులు పూర్తి చేస్తాం
### – మాటిండ్ల గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా – సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ





నారాయణరావుపేట, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం నారాయణరావుపేట మండలంలోని మాటిండ్ల గ్రామంలో ఉప సర్పంచ్ పర్శరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూజల హరికృష్ణ హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి గ్రామస్తులందరూ రావడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండేళ్లలో అనేక సంక్షేమ, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్, మహిళకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్వాలిటీ భోజనం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళుతుందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లు అధికారంలో ఉన్న కూడా మండలానికి సంబంధించిన ఎన్నో కాలువలు ఇంకా పెండిగ్ లోనే ఉండడం వలన ఇక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల మేలుకోసం పెండిగ్లో ఉన్న కాలువలను పూర్తి చేస్తామన్నారు. అలాగే మాటిండ్ల గ్రామంలో వున్నా సమస్యలను స్థానిక నేతలు పూజలకు వివరించగా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ మాట్లాడుతూ.. మండలంలో పూజల హరికృష్ణ కృషి వల్ల రోజురోజుకు కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీని ఆధారిస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఎస్సి సెల్ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి, మైనారిటీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండీ కలిమోద్దీన్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ, మండల అధ్యక్షుడు బర్మ రామచంద్రము, డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, అర్బన్ మండల అధ్యక్షుడు భిక్షపతి, ఎఎంసి వైస్ చైర్మన్ వంశీ, డైరెక్టర్లు అశోక్ గౌడ్, మహిపాల్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు బింగి యాదగిరి, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కూరటి రాజయ్య, మైనారిటీ మండల అధ్యక్షుడు ఇబ్రహీం, గ్రామ అధ్యక్షుడు బిట్ల శ్రీనివాస్, మాట్ల రాజు, గ్యాదపాక బాబు, కూరటి చెంద్రం, వార్డ్ మెంబర్ నవీన్ యాదవ్, వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మండలంలో ఆగని 'ఇసుక' దందా!

### – పట్టపగలే యథేచ్ఛగా అక్రమ రవాణా – అధికారుల కళ్లుగప్పి 'అతి తెలివి'తో తరలింపు



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) మండలంలో ఇసుకాసురుల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. అధికారుల పర్యవేక్షణ లోపమో? లేక అక్రమార్కుల తెగింపో తెలియదు కానీ, నర్సాపూర్ మండలంలో ఇసుక వ్యాపారం 'మూడు పువ్వులు ఆరు కాయలు'గా వర్ధిల్లుతోంది. తాజాగా సోమవారం పట్టపగలే రెడ్డిపల్లి గేటు మీదుగా జాతీయ రహదారిపై అక్రమ ఇసుక వాహనాలు యథేచ్ఛగా తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

**వార్తలతో రూటు మార్చిన అక్రమార్కులు**

గత కొద్దిరోజులుగా రాత్రి వేళల్లో ఇసుక తరలిస్తున్నారన్న వార్తా కథనాలు వెలువడటంతో అక్రమార్కులు తమ పంథాను మార్చుకున్నారు. రాత్రి పూట నిఘా ఉంటుందన్న భయంతో, ఇప్పుడు పట్టపగలే తమ 'అతి తెలివి'ని ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రాయితీపై ఇసుకను సరఫరా చేస్తున్న తరుణంలో, అదే అదునుగా కొందరు అక్రమ వ్యాపారులు దొంగచాటుగా ఇసుకను తరలిస్తున్నారు.

**అధికారుల మౌనం.. అనుమానాల నిలయం**

జాతీయ రహదారిపై అందరూ చూస్తుండగానే అక్రమంగా ఇసుక తరలుతున్నా, సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అసలు అధికారులకు ఈ సమాచారం తెలియదా?.. లేక అక్రమార్కులకు అధికారుల మద్దతు ఉందా.. అని స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. "రాత్రి వేళల్లో దొంగతనంగా తరలించే వారు, ఇప్పుడు అనుమతులు ఉన్న వారిలా దర్జాగా పగటి పూటే రోడ్లపైకి వస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు అడ్డుకట్ట వేయకపోవడం వెనుక ఆంతర్యమేమిటి?" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, నర్సాపూర్ మండలంలో సాగుతున్న ఈ అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పగలు 'విశ్రాంతి'.. రాత్రి వేళలో 'దోపిడీ'

### – కాళేశ్వరం కెనాల్‌పై 'మట్టి' రాక్షసుల పంజా!
### – అధికారుల పర్యవేక్షణ శూన్యం.. అక్రమార్కుల జేబులు నిండుతున్న వైనం
### – నిఘా కరువుతో చెలరేగుతున్న మాఫియా!



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) నర్సాపూర్ మండలంలో అక్రమార్కుల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. అక్రమ సంపాదనే ధ్యేయంగా, అనుమతులు అనే మాటకే తావులేకుండా కాళేశ్వరం కెనాల్‌ను మట్టి మాఫియా కబళిస్తోంది. రెడ్డిపల్లి–మంతూరు ప్రవాహక ప్రాంతంలోని కెనాల్ మట్టిపై కన్నేసిన 'మట్టి' గజదొంగలు.. నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు.

**వార్తలు వస్తే 'అండర్ గ్రౌండ్'కు!**

అక్రమ తవ్వకాలపై గతంలో వార్తా కథనాలు రావడంతో అధికారులు రంగంలోకి దిగి హడావుడి చేశారు. దీంతో అక్రమార్కులు కొన్ని రోజులు కలుగుల్లోకి వెళ్లిన ఎలుకల్లా మౌనంగా ఉండిపోయారు. అయితే అధికారుల పర్యవేక్షణ నీరుగారిందని తెలియగానే, మళ్లీ పాత దందాను తెరపైకి తెచ్చారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి తమ 'అతి తెలివి'ని ప్రదర్శిస్తూ పగటిపూట సాధువుల్లా నటిస్తూ, చీకటి పడగానే జేసీబీలతో కాలువను తోడేస్తున్నారు.

**నిబంధనలు 'బద్ధ'.. దోపిడే 'ముద్దు'గా వైనం!**

ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులకు కళ్లున్నా చూడలేని స్థితిలో ఉన్నారా? లేక అక్రమార్కుల మామూళ్ల మత్తులో జోగుతున్నారా? అని స్థానికులు నిలదీస్తున్నారు. ఒక్క గ్రాము మట్టిని తరలించే హక్కు లేకపోయినా, వేల క్యూబిక్ మీటర్ల మట్టి మాయమవుతోంది. రాత్రి వేళల్లో భారీ శబ్దాలతో వాహనాలు తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరపడం వల్ల కెనాల్ కట్టలు బలహీనపడి, భవిష్యత్తులో ప్రమాదాలు పొంచి ఉన్నాయని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. అధికారుల మౌనం అక్రమార్కులకు వరంగా మారింది. రెడ్డిపల్లి, మంతూరు పరిసరాల్లో రాత్రిపూట ఏం జరుగుతుందో ఏసీ గదుల్లో కూర్చునే అధికారులకు తెలియదా?" అని పర్యావరణ ప్రేమికులు విమర్శిస్తున్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాల్సిందే!**

కాళేశ్వరం అధికారులు రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వాహనాలను సీజ్ చేయడంతో పాటు, సూత్రధారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మహనీయుల జయంతోత్సవాల పోస్టర్ విడుదల



టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 06 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ మహనీయుల విగ్రహాల ఎదుట ఆయా గ్రామాల సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు మెంబర్ లు బహుజన నాయకులతో కలిసి మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సభ నిర్వాహకులు మాట్లాడుతూ..ఏప్రిల్ 13 న జోగిపేట శ్రీరామ పక్షన్ హల్ లో జరిగే మన మహనీయులు బాబు జాగ్జీవన్ రామ్ ,మహాత్మా పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమానికి ముఖ్య వక్తలుగానలిగంటి శరత్ చామర్ , అరుణ గోగులమండ వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ నిర్వాహకులు ఆర్ ఇటిక్యాల శంకరయ్య,పొట్టిపల్లి మొగులయ్య,సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య,మెదక్ జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మహేందర్, కాద్లూర్ మాజీ సర్పంచ్ యాదయ్య,కంది బాగయ్య, రొడ్డ డా"సాయిలు,రమేష్ నాయక్,మాసన్నగారి నాగరాజు,సంగమేష్, పొట్టిగళ్ల మోహన్,అజ్జమర్రి లింగం,చింత అనిల్ ,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాల ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం...

– మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ కార్యక్రమం

– పరిగి నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు



**పరిగి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన మాల ప్రజాప్రతినిధులకు హిమాయత్‌నగర్‌లోని ఎం.ఎస్.ఎస్ గార్డెన్ ఒ ఫంక్షన్ హాల్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలోని తాండూరు, వికారాబాద్, కొడంగల్, పరిగి నియోజకవర్గాల నుండి సుమారు యాభై మంది ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా వరల్డ్ బుక్ రికార్డు సాధకుడు జె.బీ. రాజు, మాల మహానాడు నాయకులు చెన్నయ్య, మందల భాస్కర్, బేర బాలకిషన్, విద్యార్థి సంఘాల నాయకులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన హక్కులను గుర్తుంచుకుని ప్రతి ప్రజాప్రతినిధి గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. కుల, మత భేదాలు లేకుండా సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పరిగి నియోజకవర్గం నుండి కుదావంద్‌పూర్, ఉమ్మెంతల్, కండ్లపల్లి, కడుమూర్, కిష్టపూర్ తదితర గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా, నియోజకవర్గ నాయకులు, మాల మహానాడు ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చలివేంద్రం మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు

– గద్దె విజయ్ నేత



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** బి ఎన్ రెడ్డి డివిజన్లోని బి.ఎన్.రెడ్డి నగర్ ఆటో స్టాండ్ లో గద్దె విజయ్ నేత మల్కాజిగిరి ఆడ హక కమిటీ మెంబర్ ,బి.యన్.రెడ్డి టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో రెండవ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈ చలివేంద్రాన్ని కీర్తిశేషులు జీవి చలపతిరావు గారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేయడం జరిగినది గద్దె విజయనేత సామాజికవేత్త గత 20 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందులో భాగంగా సోమవారం నాడు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈ ఈ చలివేంద్రాన్ని జీవి శ్రీదేవి చేతుల మీదుగా మజ్జిగతో ప్రారంభించడం జరిగినది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వెంకటేశ్వరరావు అశోక్, వెంకట్, చల్ల రవి చౌదరి, కిషోర్, మనోజ్ చౌదరి, జైసింహ గౌడ్, నాగరాజు, బి.యన్.రెడ్డి ఆటో యూనియన్ రాంబాబు మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగినది

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

– విద్యార్థులకు రంగారెడ్డి ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్ పిలుపు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలని, మత్తు మందులకు పూర్తిగా ఉండాలని రంగారెడ్డి ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్ అన్నారు. సోమవారం ప్రజా పాలన పగతిలో భాగంగా రెండు పాఠశాలల్లోని విద్యార్థులకు మత్తు పదార్థాలతో నిర్వీర్యం అవుతున్న యువత పరిష్కారాలు అనే అంశంపై వ్యాచ రచన, వకృత్వ పోటీలను జిల్లా పరిషత్ హైస్కూల్ రాయదుర్గ్,హుస్సేన్ షావాలి (ఊర్దు మీడియం) పాఠశాలల్లోని 300 మంది విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన 15 మందికి బహుమతులు,పోటీలతో పాల్గోన వారందరికి వాటర్ బాటిల్లను అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్ చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో ఏసీతోపాటు ఏఈఎస్ జీవన్ కిరణ్, సీఐ సుబాష్,ఎస్సైలు వెంకటేష్,రవిల, ప్రదానోపాధ్యాయులు జె.తాజ్‌బాబు,సౌబన్నీసాలు పాల్గోన్నారు.

## మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజావాణి

– 28 వినతుల స్వీకరణ



**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి :** ప్రజలు వారి సమస్యలను నేరుగా విన్నవించుకునేందుకు సోమవారం రోజున మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు కూడా పాల్గొని సమస్యలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మొత్తం 28 వినతిపత్రాలు అందగా వాటిని సంబంధిత విభాగాలకు పంపించి తక్షణ పరిష్కారం కోసం కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని వాటి పరిష్కారం వరకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని కమిషనర్ తెలిపారు ప్రజావాణిలో అందిన వినతిపత్రాలు విభాగాల వారీగా ఇంజినీరింగ్ విభాగం-7, ఎచ్ అండ్ ఎస్ విభాగం-1, టౌన్ ప్లానింగ్ విభాగం-18, యూబీడీ విభాగం-1, హెచ్‌ఎండబ్ల్యూఎస్ - 1, మొత్తం వినతులు: 28 మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.



## పరిగిలో మైనారిటీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం...





### మైనారిటీ వర్గాల అభివృద్ధికి సమగ్ర శిక్షణ, కెరీర్‌పై మార్గదర్శకత

**పరిగి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించే లక్ష్యంతో మైనారిటీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ సోమవారం పరిగిలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, అక్బర్ హుస్సేన్, మహమ్మద్ ఏజాజ్ తోపాటు కళాశాల కరస్పాండెంట్ జి. వెంకట రాములు, ఏఎంసీ వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్ కళాశాల సిబ్బంది తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరమని తెలిపారు. మైనారిటీ వర్గాల అభివృద్ధికి సమగ్ర శిక్షణతో పాటు సరైన కెరీర్ మార్గదర్శకత అవసరమని వివరించారు. ఎన్విరాన్‌మెంటల్ యాక్షన్ ట్రస్ట్ ప్రతినిధులు కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ, అందులో అందించే వివిధ కోర్సుల వివరాలను తెలియజేశారు. ఈ కోర్సులు యువతలో ఉపాధి అవకాశాలను పెంపొందించి, స్వయం ఉపాధిని ప్రోత్సహించేలా రూపొందించబడినట్లు తెలిపారు. ఈ ప్రోగ్రామ్ పరిగి తోపాటు పరిసర ప్రాంతాల యువతకు ఉపయోగపడుతూ, స్థిరమైన జీవనోపాధికి మార్గాలను సృష్టించనుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్, వివేక్ నగర్ బాలకృష్ణ నగర్ ప్రాంతాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు ?ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ క్రమశిక్షణ దేశభక్తి కలిగిన కార్యకర్తలే పార్టీకి బలమని బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ ప్రవీణ్ కుమార్, దారం వెంకటేష్ గుప్త ఆవుల సుధాకర్ రాగి వెంకట్ రెడ్డి, వేముల వెంకట్ రెడ్డి, పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఇల్లిటం నరసింహారెడ్డి, పడిగం నాగేష్, పారుపల్లి హనుమంతరావు, పిసరి శంకర్, పూజారి సోమయ్య గౌడ్, అక్కెనపల్లి వెంకటేశ్వర చారి, పెంటవల్లి వెంకన్న, పూల కృష్ణ, పెంటాజి, అంజయ్య పటేల్, అశోక్ రాజా, రాపోలు సాయి కుమార్, జగదీష్ చారి, సిహెచ్ రాములు, శ్రీనివాస్ పార్టీ సీనియర్ నాయకురాలు బాలమణి, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా రెడ్డి, గడ్డం భవాని ముసిగంపల శివ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, పబ్బాల రాము, వెంకట్ సాయి, కల్మకల్ల లింగం, జెట్ట సాయి, ధీరజ్, వెంకటేశ్వర్లు, గోవింద్ బాక్స్ హరిబాబు, సొడం మహేష్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజా సేవే నా జీవిత లక్ష్యం

– కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ – డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు.. కార్పొరేటర్





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి డివిజన్... నెహ్రూనగర్, గోపినగర్, పరిసర ప్రాంత బస్తీలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. కొన్ని చోట్ల ఎన్నో ఏళ్ల క్రితం వేసిన ఓపెన్ నాలాలను తొలగించి వాటి స్థానంలో ఆర్ సీసీ పైప్ లైన్ వేసి డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధికరిస్తూ.. శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ చర్యలు వర్షపు నీటి నిల్వ మరియు మురుగునీటి పారదుల సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయని స్థానికవాసులు సహకరించాలని సూచించారు. డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు.అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తూ.. ప్రజలను తప్పు తోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ నాయకులు తమ స్వార్థ రాజకీయా ప్రయోజనాల కోసం ప్రజలను మభ్యపెడుతూ ఆటంకాలు కలిగించడం సిగ్గు చేటు అని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండి పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని అన్నారు.ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో.. సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. అనంతరం డివిజన్ లోని పేద ప్రజలు దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు ల మంజూరు కొరకు సంబంధిత డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ గారితో ఫోన్లో మాట్లాడి తక్షణమే అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులను మంజూరు చేయమని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, నర్సింహా, ఎల్లదాస్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, మహేందర్ సింగ్, రంజిత్, గోపినగర్ అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ రమేష్, నరసింహ, శ్రీనివాస్, శేరిలింగంపల్లి నాయీబ్రాహ్మణ ప్రెసిడెంట్ సాయన్న, మంగలి రవి, పరశురామ్, శేఖర్, రాంచందర్, వెంకటయ్య, మల్లేష్, దినేష్, సమీర్, సాయి, షైబాజ్, ఉమా, సలీం, చందు, బాలరాజ్, బిక్షపతి, బబ్లు, రేణు, సజ్జన్ సింగ్, సాయికిరణ్, భరత్ గౌడ్, రేవంత్ మహిళలు ముంతాజ్ బేగం,గిరిజ, స్వరూప, మంజుల, వాణి, అనుపమ, బందెల్లి, వహ్మద, సహదేవ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండల దృష్ట్యా ఒక్కపూట విధానం అమలు చేయాలి

– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి) :** ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ కార్మికులకు ఒక్కపూట పని విధానం అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. మండుతున్న ఎండల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు పెరుగుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే ఒక్కపూట విధానం అమలు చేయాలని కోరారు. కార్మికుల వేతనాల్లో అకారణ కోతలు విధించడం సరికాదన్నారు. ఈఎస్ఐ కార్డులు, పే స్లిప్పులు అందించడంతో పాటు సబ్బులు, నూనెలు, వాటర్ మెన్లకు అవసరమైన పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గంగారం నరేష్, సిహెచ్ నరేష్, కిష్టయ్య, దస్తగిరి, మాణిక్యం, జనార్ధన్, మహేందర్, ఎల్లయ్య, భాస్కర్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

– రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

– శంషాబాద్ మండలం లోని 18 మందికి సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కవ్వగూడలో 7 మందికి, పాలమాకులలో ఇద్దరికీ, పెద్దషాపూర్ లో ఇద్దరికీ, అల్లీకోల్ తాండలో ఇద్దరికీ, జూకల్ లో ఒక్కరికీ, పెద్ద తుప్పర తాండలో ఒక్కరికీ, నర్కుడలో ఇద్దరికీ, సుల్తాన్ పల్లిలో ఒక్కరికీ, మొత్తం 18 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 7 లక్షల రూపాయల చెక్కును ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉండేది కానీ అది ఏ ఒక్కరికి సరిగా అందేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి చేయూతనిచ్చే విధంగా ఆపదలో ఉన్న వారికి ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి గ్రామాలలో పేదవారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఇంకా ఎవరికైనా రాకుంటే విడతల వారీగా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీరటీ రాజు ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్,దండు ఇస్తారి, శ్రీకాంత్ గౌడ్, సత్యనారాయణ గౌడ్,రమేష్ యాదవ్,రాంగోపాల్, నీళ్ల శ్రీధర్ గౌడ్, సత్యానందం, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



## పరిగి రైతుల పరామర్శకు నేడు హరీష్ రావు పర్యటన



**పరిగి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పరిగి మండలంలో నేడు పర్యటించనున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో సుమారు 1200 ఎకరాల భూమిని కోల్పోతున్న కాళ్ళాపూర్, రాపోల్ గ్రామాల రైతులను ఆయన పరామర్శించనున్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారికి మద్దతు తెలియజేయనున్నట్లు స్థానిక బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ పర్యటనకు స్థానికంగా ప్రాధాన్యత ఏర్పడింది.

## తాండూరు మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్‌గా నాగారం మల్లేశం

కమిషనర్‌ను కలిసిన బిజెపి కౌన్సిలర్లు



**తాండూరు ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :** తాండూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా నాగారం మల్లేశం ను ఎంపిక చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం మాట్లాడుతూ తాండూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ఏకగ్రీవంగా నియమిస్తూ వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రహల్లాద రావు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మనోహర్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, పటేల్ విజయ్ కుమార్, బిజెపి కౌన్సిలర్లు అంతారం కిరణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు చిదిరి ప్రకాష్,మంతటి రాజు, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ బండారి, చాకలి బిచ్చప్ప, ప్రభాకర్ గౌడ్, బబ్లు, సాయిలు బస్వరాజు లు శుభాకాంక్షలు చెప్పారు.

## భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవం

– బిజెపి సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్‌బిఆర్ అపార్ట్‌మెంట్ వద్ద జండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ దేశ సేవకు అంకితమైన పార్టీ. ప్రతి కార్యకర్త దేశభక్తి, సేవా భావంతో పనిచేస్తూ పార్టీని మరింత బలపరచాలి.ప్రజల సమస్యల పరిష్కారమే మన ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ గౌడ్,మాణిక్ రావు,మనోహర్, గుండె గణేష్,రాజేష్,అభిరామ్ రత్నకుమార్, విజేందర్, జాజిరావు శ్రీను,,చందు, కమల్ పాండే, చోటారాం,, రాము,పి నాగులు,అప్పారావు,వినోద్, శివ భాష, ప్రభాకర్,మన్యం వెంకట్, వెంకటరమణ,శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.దేశభక్తి నినాదాల మధ్య ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## హామీ నెరవేర్చిన కౌన్సిలర్.. రోడ్డు పనులకు శ్రీకారం



**చేవెళ్ల ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు పనులను మున్సిపల్ కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ ప్రారంభించారు. దేవుని ఎరవల్లి నుంచి ఊరెళ్ల రోడ్, సాగర్ కాలేజీ వరకు వెళ్లే రహదారిని సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 6( ప్రజాజ్యోతి ) ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరి





యంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 233 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 82 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల భవనం మంజూరు చేయాలని వినతి

కథలాపూర్, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి): తాండ్రియాల ప్రభుత్వ పాఠశాలలో నూతన భవనం మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ జంగ శివాని రంజిత్ సోమవారం




ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రాజారెడ్డికి వినతి పత్రం అందజేశారు. పాఠశాల భవనం ప్రమాదకరంగా మారిందని, విద్యార్థుల భద్రత దృష్ట్యా నూతన భవనం మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ విషయంపై అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి పాఠశాలకు కొత్త భవనం మంజూరు అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

# ఇప్పపెల్లి భూములను రక్షించాలని ప్రజావాణిలో ఫిర్యాదు

కథలాపూర్, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి): మండలంలోని ఇప్పపెల్లి గ్రామానికి చెందిన రెవెన్యూ, అటవీ భూములను రక్షించాలని కోరుతూ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆర్డీఓ జీవాకర్‌కు వినతి పత్రం



అందజేశారు. గ్రామ భూముల రక్షణ కోసం రెవెన్యూ, ఫారెస్ట్ సరిహద్దులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. అలాగే ప్రక్క గ్రామాల వారు ఆక్రమించుకున్న రెవెన్యూ, అటవీ భూములను తిరిగి ఇప్పపెల్లి గ్రామానికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ స్పందించి సమస్యను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇక్కడ సర్పంచ్ సంభ నవీన్, ఉప సర్పంచ్ సుజాత రంజిత్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# చొప్పదండిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం

చొప్పదండి, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి): చొప్పదండి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్నిపట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రావన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద బీజేపీ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు



పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో బీజేపీ పాత్రను వివరించి, పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, వాటిని ప్రజలకు చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 13 వ వార్డు కౌన్సిలర్ జిట్టా మంగ–కుమార్,జిల్ల కార్యదర్శి చేపూరి సత్యం ,జిల్ల కౌన్సిల్ సభ్యులు గుండేటి శివ శంకర్,జిల్లా నాయకులు మంచికట్ల మల్లేష్,గుర్రం సమర సింహా రెడ్డి, సంగ నరేష్ పట్టణ నాయకులు చల్ల అనూష్,అర్థవెల్లి శ్రీను, కోటగిరి ప్రశాంత్,సిరిపురం శ్రీను,వడ్లూరి సుధాకర్,బొడిగె ఆదిత్య,పెంచి కల రమాదేవి ,తాటిపెల్లి,సంతోష్,అమరగొండ తిరుపతి,ఎగుర్ల అంజయ్య,కల్లెం మనీష్,జాగిరి రాజేందర్,చెట్ల రామకిషన్,పెంచికల అజేయ్ స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొని పార్టీకి తమ మద్దతు తెలిపారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా కొనసాగింది.

# సివిల్ సప్లై రెవెన్యూ సంయుక్త దాడులు

- అక్రమ ఎల్‌పీజీ వినియోగంపై కట్టడి
- 48 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

కోరుట్ల,ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగంపై అధికారులు కఠిన చర్యలు ప్రారంభించారు. సివిల్ సప్లై శాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో మొత్తం 48 గ్యాస్ సిలిండర్లు పట్టుబడ్డాయి. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌పీజీ గ్యాస్ అక్రమ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతున్న నేపథ్యంలో కోరుట్లలో కూడా అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో పట్టణంలోని పలు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మరియు వ్యాపార స్థలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీలలో గృహ వినియోగానికి కేటాయించిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వెంటనే స్పందించిన అధికారులు మొత్తం 48 ఎల్‌పీజీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సివిల్ సప్లై శాఖ డీటీ ఉమాపతి మాట్లాడుతూ,గృహ వినియోగానికి ఇచ్చే గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం పూర్తిగా చట్టవిరుద్ధం. ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.అదే సమయంలో, అక్రమ వినియోగంపై సమాచారం అందిస్తే వెంటనే స్పందిస్తామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగు



తాయని తెలిపారు.అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య వినియోగానికి మళ్లించడం వల్ల ప్రభుత్వానికి నష్టం కలగడమే కాకుండా, భద్రతా సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు నిబంధనలు పాటించాలని సూచించారు.ఇక రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతున్నాయని, ఎల్‌పీజీ వినియోగంలో పారదర్శకత కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు

– ప్రజలకు హెచ్చరిక

గృహ వినియోగ గ్యాస్‌ను వాణిజ్యంగా వాడరాదు.అక్రమ నిల్వలు, వినియోగంపై సమాచారం ఇవ్వాలి నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు ఈ దాడులతో కోరుట్లలో అక్రమ గ్యాస్ వినియోగంపై కొంతవరకు కట్టడి ఏర్పడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 46 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కోరుట్ల పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనుప్ రావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, అల్లాడి ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ మరియు దీన్ దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాల స్ఫూర్తితో బీజేపీ ముందుకు సాగుతోందన్నారు. ఏకాత్మ మానవతావాదం, అత్యోదయ సిద్ధాంతాలను అవలంబిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. 1980లో కేవలం రెండు సీట్లతో ప్రారంభమైన పార్టీ, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి 14 కోట్లకు పైగా కార్యకర్తలు ఉన్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, కౌన్సిలర్ తిరుమల వాసు, గుగులోతు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ మరియు బీజేపీ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్, సీనియర్



నాయకులు సుదవేని మహేష్, ఎంబెరి నాగభూషణం, గిన్నెల శ్రీకాంత్, పోతుగంటి శ్రీనివాస్, చిరుమల్ల ధనుంజయ్, మ్యాకాల గణేష్, చెట్లపెల్లి ఓం ప్రకాష్, తులసి కృష్ణ, మచ్చ శేఖర్, బెక్కం అశోక్, బాలాజీ రావు, రచమడుగు శ్రీనివాస్ రావు, గిన్నెల అశోక్, తల్లపెల్లి శ్రీనివాస్, చిట్యాల రాజేందర్, ఒల్లజి నగేష్, రాదరపు సత్యనారాయణ, మైధం సత్యనారాయణ ,రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు సొరుపక రమేష్, యువమోర్చా అధ్యక్షులు కళాల సాయిచంద్, ధమ్మా సంతోష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లల నారాయణ రెడ్డి, మామిడి మల్లేష్ రెడ్డి, మల్లేశం, అక్మల్, జక్కుల ప్రవీణ్, నరవేని అశోక్, ప్రవీణ్, తైదల ప్రశాంత్, బాల్క ప్రేమ్ సాగర్, కైరంకొండ రాజా, గంగారాం, నల్ల రాజుకుమార్, గోదా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల గడి బురుజుల భూముల కబ్జాలపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు

## - ప్రజావాణిలో విఎల్టిలను రద్దు చేయాలని కోరిన అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు

కోరుట్ల,ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలోని చారిత్రక గడి బురుజులు మరియు వాటి పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామ కంఠం, ఆబాదీ భూములపై అక్రమ కబ్జా



ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గడి బురుజుల పరిరక్షణ సమితి మరియు అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, గడి బురుజుల చుట్టుపక్కల ఉన్న ఖాళీ భూములను లక్ష్యంగా చేసుకుని కొందరు భూ మాఫియా వ్యక్తులు నకిలీ దస్తావేజులు సృష్టించి, అనుమానాస్పద వీఎల్టీల ఆధారంగా ఆ భూములను వ్యక్తిగత ఆస్తులుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇకనైనా తమరు వాటిని రద్దు చేయాలని కోరగా జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ కోరుట్ల కమీషనర్ ను పిలిచి ఏమైనా ఆనాలోచనలు జరిగినట్లయితే వేంటనే రద్దు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ పేట భాస్కర్, ఎండి ముజాహిద్, చింత భూమేశ్వర్, ఎండి ముజీబుర్ రెహమాన్ లు మాట్లాడుతూ ఇంకా ఈ భూములను ప్లాట్లుగా మార్చి రిజిస్ట్రేషన్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు, వివిధ పార్టీల నాయకులు కోరుట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.గడి బురుజులు పట్టణ చరిత్రకు ప్రతీకలని, అవి కబ్జాకు గురైతే భవిష్యత్ తరాలకు అమూల్యమైన వారసత్వం కోల్పోయే ప్రమాదం ఉందని ఇది ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో గడి బురుజుల ప్రాంతాన్ని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించేలా కూరగాయల మార్కెట్, పార్కు ఏర్పాటు, గడి బురుజులలో ఉన్న మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని మరియు కోనేరును పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .అలా కానీ పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు.

# ప్రజావాణికి 253 దరఖాస్తులు

## స్వీకరించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -06 (ప్రజాజ్యోతి) జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు. అర్జీలు పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 253 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 67, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి 64, హౌసింగ్ శాఖకు 46, జిల్లా పంచాయతీ అధికారికి 13, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 9, జిల్లా విద్యాధికారికి 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, నీటి పారుదల శాఖ, సెస్ సంస్థ, ఎస్డీసీ, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వైద్యాధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు మూడు చొప్పున, జిల్లా అటవీశాఖ అధికారి, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్లకు రెండు చొప్పున, చేనేత చేనేత శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిజిల్లా పౌర సంబంధాల అధికారి, ఈ డీ ఎం, ఆర్ అండ్ బీ అధికారి, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు



రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి, పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధా భాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి జిల్లాలో ఫుడ్ సేఫ్టీ డే సందర్భంగా అవగాహన వాక్ థాన్

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి; ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఫుడ్ సేఫ్టీ డే సందర్భంగా "ఈట్ రైట్" (సరైన ఆహారం)పై అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి పట్టణంలో వాక్ థాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటీఐ మైదానం నుండి జిల్లా ఆసుపత్రి వరకు ఈ అవగాహన ర్యాలీ కొనసాగింది. కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను వివిధ కార్యక్రమాల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా సోమవారం ఫుడ్ సేఫ్టీ డే నిర్వహించినట్లు చెప్పారు. అలాగే ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా, హాస్టళ్లలో పనిచేసే ఫుడ్ హ్యాండ్లర్లకు శిక్షణ కార్యక్రమాలు, సంబంధిత శాఖల ద్వారా హోటళ్ల తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు.

ప్రజలు సరైన ఆహారాన్ని సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, ఆహారంలో ఉప్పు, చక్కెర తక్కువగా వాడాలని సూచించారు. రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలని, వంటల్లో అధికంగా నూనె వాడకాన్ని తగ్గించాలని అన్నారు. బయట ఆహారం కంటే ఇంటి ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఖరీదైన పండ్లు మాత్రమే తినాల్సిన అవసరం లేదని, సీజన్‌కు అనుగుణంగా లభించే పండ్లు తిన్నా మంచి పోషక విలువలు లభిస్తాయని తెలిపారు.




అలాగే రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం లేదా నడవడం ఆరోగ్యానికి చాలా మంచిదని చెప్పారు. దీని వల్ల మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, ఊబకాయం, పోషకాహార లోపం, రక్తహీనత వంటి అసంక్రమిత వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్. రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కావేటి రాజగోపాల్, లయన్స్ క్లబ్ సభ్యులు బోడకుంట రామకృష్ణ, మీచాల సత్యనారాయణ, రేకులపల్లి శశాంక్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టె లక్ష్మయ్య, వైద్య అధికారులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ సంయుక్త, రాఘవపూర్ పీహెచ్‌సీ, రాగినేడు పీహెచ్‌సీ, పెద్దపల్లి యూపీహెచ్‌సీకి చెందిన ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కస్తూర్బా, మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలల విద్యార్థులు కూడా ఈ వాక్ థాన్‌లో పాల్గొన్నారు.

# చీకోడ్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

ముస్తాబాద్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి ): చీకోడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ రెడ్డి, ఉచిడి బాల్ రెడ్డి, శీలా ప్రశాంత్, హౌసింగ్ ఏ ఈ , గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ రంజిత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరెడ్ల కొండల్ రెడ్డి, చీకోడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పు రమేష్, పిట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చీకోడ్ గ్రామంలో మానవత్వానికి నిదర్శనం - పులి విట్టల్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సహాయం

ముస్తాబాద్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి ): చీకోడ్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన పులి విట్టల్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మానవత్వాన్ని చాటుతూ 25 కిలోల బియ్యం సంచిని అందజేశారు. ఈ



సందర్భంగా నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, తమ వంతు సహాయాన్ని అందించారు. గ్రామస్థులు ఈ చర్యను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుక లు పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్.

వేములవాడ,ఏప్రిల్,6:ప్రజాజ్యోతి వేములవాడ పట్టణం లో సోమ వారం రోజున భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 46 వ ఆవిర్భావ దినో త్సవ వేడుకలు జరిగినాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాల యంలో



అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసి ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ 1980లో భారతీయ జన సంగ్ గా స్థాపించ బడ్డ పార్టీ కేవలం రెండు ఎంపీ సీట్లలో ప్రారంభించి భారత దేశం లో నరేంద్ర మోడీ నాయకత్వం లో వరుసగా మూడోసారి ప్రధాని నాయకత్వంలో కొనసాగుతుంద ని అన్నారు రాజకీయ పార్టీ అయినప్పటికీ కేవలం దేశం కోసం ధర్మం కోసం మాత్రమే పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పా ర్టీ అని అన్నారు

ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నింటి హనుమాన్లు బోనాల శివ వివేక్ రెడ్డి అన్నం నరసయ్య నామాల శేఖర్ నేరేళ్ల సాయి బిల్ల కృష్ణ గుడిసె మనోజ్ కేసరి య శ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన నేల కోసం సేవా యజ్ఞం... ఆలయ ఫౌండేషన్

## తహసీల్దార్ కార్యాలయంలో బెంచీలు ఏర్పాటు – అభినందనలు వెల్లువ

వీణవంక, ఏప్రిల్ 7 ( ప్రజాజ్యోతి ) వీణవంక మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రెండు



బెంచీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఒక బెంచీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ ఆదేశాల మేరకు, కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా గుణసాగర్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆలయ ఫౌండేషన్ ద్వారా పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు, వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఘన్ముక్ల మోడల్ స్కూల్ మరియు ఘన్ముక్కుల గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాలకు మంచి స్పందన లభించిందన్నారు."విద్య, వైద్యం, ఉపాధి" లక్ష్యాలతో ఆలయ ఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోందని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో పనిచేస్తూ కూడా పుట్టిన గడ్డపై సేవ చేయడం నరహరిగారి గొప్పతనమని ప్రజాప్రతినిధులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వీణవంక తహసీల్దార్ దాసరి రాజమౌళి, వల్భాపూర్ గ్రామ సర్పంచ్ అందె శ్రీమతి కుమార్, పల్లె బోయిన రాజ్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

### ముదిగొండ, ఖమ్మం ప్రధాన రహదారిపై
# భారీ వృక్షాల కొమ్మల దొంగతనం



**ముదిగొండ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)** ముదిగొండ ఖమ్మం ప్రధాన రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్న సమయంలో రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షాలకు అధికారికంగా వేలం (ఆక్షన్) ప్రక్రియ జరుగుతుండగానే గుర్తుతెలియని దుండగులు అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే భారీ వృక్షాల కొమ్మలను నరికివేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. స్థానికుల సమాచారం మేరకు, పనులు జరుగుతున్న ప్రాంతంలో ఉన్న పలు భారీ వృక్షాల కొమ్మలను రాత్రి వేళల్లోనే ముదిగొండ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కట్ చేసి తరలించినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో ప్రభుత్వా ఆదాయానికి భారీ నష్టం వాటిల్లుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి నిందితులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు .

### పిప్పిరి బహిరంగ సభకు
# భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**చింతకాని ఏప్రిల్ 02ప్రజాజ్యోతి ప్రతినిధి** :నాటి సీఎల్పీ లీడర్ నేటి ఉప ముఖ్యమంత్రి ఉ ఆర్థిక,విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ యాత్ర చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, విజయానికి గుర్తుగా పిప్పిరి లో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ బహిరంగ సభకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, కోసూరి శ్రీను,రాహుల్, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు,

### ఇందిరమ్మ ఇంటి స్లాబ్‌ను
# ప్రారంభించిన సర్పంచ్ తాళ్ళూరి స్వప్న



**చింతకాని ఏప్రిల్ 06ప్రజాజ్యోతి ప్రతినిధి:**మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని తెలంగాణ ఉముఖ్యమంత్రిడఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు రూంజ కళావతి ఇంటికి ఈరోజు కొబ్బరికాయ కొట్టి స్లాబ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ తాళ్ళూరి స్వప్న, కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో... మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మొదటి వార్డు సభ్యులు తోటకూరి హరీష్, కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి రమేష్, సింగ్ కిషోర్, కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, గ్రామ కార్యదర్శి చామర్తి కృష్ణమాచారి, నాలుగోవ వార్డ్ సభ్యులు కొత్తపెల్లి నరసమ్మ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు, గ్రామ ఉపాధ్యక్షులు యరమల ప్రసాద్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టల కృష్ణ,కాసిమాల శ్రీను, సుధాకర్, రవి, లక్ష్మణ్, మేస్త్రి మైబు, కర్లపూడి బాబు, బంధుమిత్రులు,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ముదిగొండ తహసీల్దార్‌ను
# కలిసిన న్యూ లక్ష్మీపురం సర్పంచ్

**ముదిగొండ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)** ముదిగొండ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వి.రవి ని న్యూ లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం బాబు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి పనుల విషయంలో మరియు రెవెన్యూ పరమైన అంశాల్లో తహసీల్దార్ కార్యాలయం నుంచి అందుతున్న సహకారానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి డేగల సురేష్ కూడా పాల్గొన్నారు.



### యుడిఎఫ్ అభ్యర్థుల గెలుపు
# లక్ష్యంగా పొంగులేటి, మట్టా ప్రచారం
– కేరళలో ప్రచారం చేసిన డాక్టర్ మాట్టా



**సత్తుపల్లి ఏప్రిల్06(ప్రజా జ్యోతి)** కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో యు.డి.ఎఫ్ అభ్యర్థుల విజయం కోసం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తోపాటు, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సోమవారం ముమ్మర ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం చేస్తూ, హస్తం గుర్తు చూపిస్తూ, ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడిన మలి రోజు నుండి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, మీరంతా కాంగ్రెస్ పై ఓటు వేసి అభ్యర్థులను గెలిపిస్తే, నిరుపేదను కచ్చితంగా అభివృద్ధి చెందుతారని ప్రచారం చేశారు. అలప్పుజ, మావేలీకేరి, అదూర్, అంబలపూజా, నియోజకవర్గంలో పర్యటించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### నాగులవంచ గ్రామంలో
# ఘనంగా భారతీయ జనతా పార్టీ జెండా అవిష్కరణ



**చింతకాని ఏప్రిల్ 06ప్రజాజ్యోతి ప్రతినిధి :**ఈరోజు చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు కొండా గోపి చేతుల మీదగా ఘనంగా జండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండా గోపి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తారీఖున బీజేపీ పార్టీ ఆవిర్భవించిందని,పండిట్ దీన్ దయళ్ ఉపాధ్యాయ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ లాంటి పెద్దలు పార్టీ వ్యవస్థాపకులుగా ఉండి పార్టీ నిర్మాణం చేసి, సిద్ధాంతాలకు కట్టుబడి వారి జీవితాలను త్యాగాలుచేసి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని, 1984 లో మొట్టమొదటిసారిగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ కేవలం 2 స్థానాలు మాత్రమే గెలుచుకుని,1996–2004 మధ్యకాలం లో అటల్ బిహారి వాజ్పేయి మరియు అద్వానీ నాయకత్వంలో 1996లో 13 రోజులు పాటు, 1998లో 13నెలలు పాటు, 1999లో పూర్తి కాలం మూడుసార్లు కేంద్రంలో అధికారాని చేపట్టిందని, ఆ తర్వాత నరేంద్ర మోడీ నాయకత్వంలో 2014 నుండి వరసగా స్పష్టమైన మెజారిటీతో అధికారంలో ఉంటూ దేశ సమగ్రతను కాపాడుతూ దేశం కోసం, ధర్మం కోసం అను నిత్యం పనిచేస్తూ ఈరోజు ప్రపంచ దేశంలోనే మోడీ నేత్రుత్వంలో అసాధ్యం కానివి కూడా సుసాధ్యం చేస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పతంగా నిలబెడుతున్నారని అదేవిధంగా బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉంటూ, బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ సిద్ధాంతాలకి కట్టుబడి ఉండాలని, బిజెపి పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క సామాన్య కార్యకర్తలకి పార్టీలో భవిష్యత్తు ఉంటుందని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు ఇమ్మడి సత్యనారాయణ, గోదా మంగయ్య, సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను, మద్దినేని వెంకటేశ్వర్లు, చెన్నూరి నాగచారి, జిల్లా కౌన్సిలర్ నెంబర్ ఆవులూరి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సిద్దు మియా, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, యువమోర్చా నాయకులు సత్తెనపల్లి గోపి,వేముల ఎల్లయ్య, దేశిన్ని గోపాల్ రావు, బల్లి పిచ్చా రావు, చింతల తాతారావు,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

### తహశీల్దార్‌ను కలిసిన
# వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు



**ముదిగొండ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రవిని సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ( వి హెచ్ పి ఎస్ ) మండల కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు పూల మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ భేటీలో వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వికలాంగులకు అందాల్సిన 35 కేజీల రేషన్ బియ్యం మరియు దానికి సంబంధించిన రేషన్ కార్డుల వివరాలను వికలాంగుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఇనుప ఉపేందర్ సుదీర్ఘంగా వివరించారు.

**ఎమ్మార్వో సానుకూల స్పందన**

వికలాంగులతో కాసేపు ముచ్చటించిన తహశీల్దార్ రవి మండలంలోని వికలాంగులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తనకు వికలాంగులు తీసుకువచ్చిన శాలువాతో తిరిగి వారినే శాలువాతో సత్కరించారు అనంతరం 35 కేజీల బియ్యం కార్డుల విషయంలో నిబంధనల మేరకు వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గుంజులూరి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఇనుప ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు షేక్ సైదా పాషా,గౌరవ సలహాదారు వేర్పుల వెంకయ్య, ప్రధాన కార్యదర్శి సురుగు నరసింహారావు, మహిళా మండల అధ్యక్షురాలు తుడుం రమాదేవి , ఉపాధ్యక్షురాలు షేక్ జరీనా,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఇంచార్జ్ ఎల్. భద్రం, సభ్యులు గుర్రం రాము, ఉసికల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాగితాలపై ఇండ్లు.. నేలపై శూన్యం!
– ఇందిరమ్మ ఇళ్లలో భారీ గోల్‌మాల్ ఆరోపణలు – 20 ఏళ్ల క్రితం మంజూరు.. పేదల పేర్లపై నిధులు మాయం





**కొత్తగూడెం, ఏప్రిల్ 6 ( ప్రజాజ్యోతి )** పేదల ఆశల పథకంగా నిలవాల్సిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సాటివారి గూడెం గ్రామ పంచాయతీలో అవకతవకల కూపంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగితాలపై ఇళ్లు మంజూరు చేసి నిధులు డ్రా చేసినప్పటికీ వాస్తవానికి భూమిపై ఒక్క ఇల్లు కూడా కనిపించకపోవడం సంచలనంగా మారింది. లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన పలువురు బాధిత కుటుంబాలు తమకు ఇప్పటికీ సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. అయితే అధికార రికార్డుల్లో మాత్రం తమ పేర్లపై దాదాపు 20 సంవత్సరాల క్రితమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిధులు కూడా విడుదల చేసినట్లు చూపిస్తున్నారని తెలిపారు. ఈ నిధులు ఎవరి చేతుల్లోకి వెళ్లాయో ఎవరూ వినియోగించుకున్నారో తెలియక తాము నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు లేని మాకు కాగితాలపై ఇళ్లు చూపించడం ఎంత వరకు న్యాయం? అంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఎవరో చేసిన తప్పుకు తామే బలయ్యామని తమకు రావాల్సిన ఇల్లు ఇప్పటికీ దక్కలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై బాధితులు జిల్లా అధికారులను ఆశ్రయించి గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. తక్షణమే తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అలాగే గతంలో తమ పేర్లపై మంజూరైన నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ప్రధాన మంత్రి సూర్యఘర్
# ముక్తి బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలి
– జిల్లా కలెక్టర్ అంకిత్





**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 6,ప్రజా జ్యోతి:** ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన పథకంపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో నిర్వహించారు , కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను జిల్లాలో అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఇళ్ల పైభాగంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని, స్వయం విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు దోహదపడటంతో పాటు కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు . అదనంగా, వినియోగించని విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి తిరిగి ఆదాయం పొందే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒక కోటి కుటుంబాలకు ప్రతి నెల 300 యూనిట్ల వరకు ఉచివిద్యుత్ అందించడం ఈ పథకం లక్ష్యమని వెల్లడించారు, సబ్సిడీ వివరములు తెలియజేస్తూ కిలోవాట్ వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.30,000, 3 కిలోవాట్ , అంతకంటే ఎక్కువ సామర్థ్యంపై అదనంగా రూ.18,000 సబ్సిడీ అందించబడుతుందని తెలిపారు. పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, విద్యుత్ బిల్, బ్యాంక్ పాస్‌బుక్, ఫోటో అవసరమని తెలిపారు. అర్హులైన వినియోగదారులు అధికారిక వెబ్‌సైట్ **pmsuryaghar.gov.in** లో నమోదు చేసుకుని రాష్ట్రం, విద్యుత్ పంపిణీ సంస్థ, కస్టమర్ నంబర్ తదితర వివరాలను నమోదు చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ జి. మహేందర్, టీజీఆర్ఈడీసీఓ జిల్లా మేనేజర్ పి. అజయ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం



**ఆళ్ళపల్లి. ఏప్రిల్6. ప్రజాజ్యోతి** ఆళ్లపల్లి మండల మర్కోడు పంచాయతీలో సోమవారం భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని. వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారి పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధి కోసం బీజేపీ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. బీజేపీ విధానాలు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆకర్షితులై యాసరపు జనార్దన్, బొమ్మల నరేందర్, ఏడుల్ల సత్యనారాయణ. ఈ రోజు అధికారికంగా పార్టీలో చేరారు. వీరికి మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పూణేం రాంబాబు, కొమరం లక్ష్మయ్య, గోగ్గేలా రాంబాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఢిల్లీ అసెంబ్లీ వద్ద భద్రతా వైఫల్యం

సెక్యూరిటీని ఛేదించుకుని దూసుకు వచ్చిన కారు
కారును స్వాధీనం చేసుకుని, డ్రైవర్ అరెస్ట్

న్యూఢిల్లీ,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ వద్ద సోమవారంనాడు కీలకమైన భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. సెక్యూరిటీని ఛేదించుకుని ఓ కారు దూసుకు వచ్చింది. ఉత్తరప్రదేశ్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఒక వాహనం బలవంతంగా అసెంబ్లీ ఆవరణలోకి అడుగుపెట్టినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటన సంచలనం సృష్టించగా, ఢిల్లీ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, గేట్ నెంబర్ 2 వద్దనున్న ఇనుప బ్యారియన్‌ను ఛేదించుకుంటూ ఒక వాహనం అసెంబ్లీ ఆవరణలోకి అడుగుపెట్టింది. వాహనం డ్రైవరు స్పీకర్ విజేందర్ గుప్తా కార్యాలయం వైపు దూసుకుపోయాడు. కార్యాలయం ముందు ఫ్లవర్ బోకే ఉంచడంతో పాటు స్పీకర్ కారుపై ఇంకు చల్లినట్టు గుర్తించారు. ఘటన అనంతరం వాహనం అక్కడి నుంచి వెళ్లిపోయింది. హైసెక్యూరిటీ జోన్‌లో ఈ ఘటన చోటుచేసుకోవడం భద్రతా ఆందోళనలను మరింత పెంచినట్టు చెబుతున్నారు. ఈ ఘటనపై అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు వెంటనే విచారణ చేపట్టారు. నిందితుడిని అరెస్టు చేసి కారును స్వాధీనం చేసుకున్నారు. కాగా, అసెంబ్లీ ప్రాంగణంలో ఉంచిన పుష్పగుచ్ఛంలో ఎలాంటి బాంబు లేదని పోలీసులు తేల్చారు. ప్రస్తుతం సీసీటీవీ ఫుటేజ్‌ను స్కానింగ్ చేసి వాహనం డ్రైవరు ఈ ఘటనకు పాల్పడడానికి కారణంపై విచారణ జరుపుతున్నారు. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలోనూ అసెంబ్లీకి బాంబు బెదిరింపులు వచ్చాయి. తాజా ఘటనతో హైసెక్యూరిటీ జోన్‌లో భద్రతా ఉల్లంఘనలు మరింత ఆందోళనలను కలిగిస్తున్నాయి.

## ప్రజారోగ్యంపై వాకథాన్

జెండా ఊపిన మంత్రి దామోదర

హైదరాబాద్,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి): శారీరకంగా ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగా దృఢంగా ఉండగలమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ మేరకు పీవీ మార్గ్ జలవిహార్ నుంచి




హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకు ఏర్పాటు చేసిన వాకథాన్‌ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. వాకథాన్‌లో పాల్గొన్న వారితో కలిసి మంత్రి జలవిహార్ నుంచి హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకు నడిచారు. కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ వారం రోజుల పాటు ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు.

## కెసిఆర్ కార్యాలయంపై దాడి

గజ్వేల్ బంద్‌తో మూతపడ్డ దుకాణాలు

గజ్వేల్,ఏప్రిల్6(ప్రజాజ్యోతి): గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు. ఆర్టీసీ బస్సులన్నీ డిపోకే పరిమితమయ్యాయి. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. బంద్ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమని తెలిపారు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌కు దాడుల సమాచారం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు హామీలపై దృష్టి సారించాలని సూచించారు. హామీలను మరిచి ప్రతిపక్షాలపై దాడులు చేయడమేంటని వంటేరు ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా వారి ఆఫీసుల్లో మోదీ ఫొటో పెట్టారా అని నిలదీశారు. బీజేపీ ఎమ్మెల్యేల ఆఫీసుల్లోనూ సీఎం ఫొటో పెట్టిస్తారా అని ప్రశ్నించారు.గజ్వేల్ ఎమ్మెల్యే అధికార కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. బీఆర్ఎస్ శ్రేణుల పిలుపు మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. గజ్వేల్ బంద్‌లో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ముందు బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జూన్ 2 లోపల అదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు శిలాఫలకం

మొదటిపేజీ తరువాయి..

పాదయాత్ర చేప ట్టారని, దీని ద్వారా ప్రజాసమ స్యలను తెలుసుకున్నారని అ న్నారు. ప్రతి సమస్యను ఎప్ప టికప్పుడు నాదృష్టికి తీసు కొ చ్చారని పేర్కొన్నారు. ఇం దు లో భాగంగానే ఇచ్చిన హామీ లను ప్రజల వారీగా పరిష్కరి స్తున్నామని, బోథ్ నియోజక వర్గంలో సుమారు రూ. 1250 కోట్ల నిధుల వ్యయంతో అభి వృద్ధి పనులను ప్రారంభించా మని అన్నారు. పేద వారికి స్వంతం గా ఇళ్లు ఉండాలని ఉద్దేశ్యంతో ప్రతి నియోజక వ ర్గానికి రూ. 3500 కోట్ల నిధుల తో పేద వారికి ఇందిరమ్మ ఇ ళ్లు నిర్మిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా



రూ. 22 వే ల, 500 కోట్ల నిధులతో 4 ల క్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ల ను ఇప్పటి వరకు నిర్మించామ ని. తాము ఏ కార్యక్రమం చేసి నా పేద వాళ్ల కోసమే నని అ న్నారు. ఎన్నికల వరకే రాజ కీయాలు ఉండాలని ఆ తరు వాత అంతా అభివృద్ధి, సంక్షే మం ఎజెండా గా ముందుకు పోతున్నామని అన్నారు. ఎ న్ని కష్టాలు పెట్టినా తట్టుకుని నిలబడ్డామని, అభివృద్ధి సభ లు పార్టీలకు అతీ తంగా నిర్వ హి స్తున్నామన్నారు. ప్రజా పా లన, ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి పక్షాలకు అవకాశం ఇస్తు న్నామని పేర్కొన్నారు. చట్ట స భలోనే కాదు.. బహిరంగ సభ ల్లో కూడా అవకాశం ఇస్తున్నా మని, వారి వారి నియోజక వర్గాల్లో నెలకొన్న సమస్యల ను తెలుసు కున్నామని, ప్రతి పక్ష ఎమ్మెల్యేలు అని చూడ కుండా వారికి కూడా నిధుల ను మంజూరు చేసి విడుదల చేస్తున్నామని అన్నారు. ప్రజ ల కోసం ప్రజా పాలన తీసుకు రావాలని అనాడు పోరా డా మని, ఇచ్చిన హామీలను నెర వే రుస్తున్నామని అన్నారు. తాము చేసిన అభివృద్ధిని చూసి కొంత మంది ఓర్వడం లేదని, వచ్చే జూన్ 2 లోపల అదిలాబాద్ వచ్చి ఎయిర్ పో ర్టుకు శిలాఫలకం వేస్తామని, తుమ్మిడి హట్టి దగ్గర చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టు పనులు మళ్లీ ప్రారంభించి, ఆదిలాబా ద్ జిల్లాకు సాగు నీరు ఇచ్చి తీ రుతాం అని నొక్కి చెప్పారు. బాసర ఆలయాన్ని విస్తరించా ల్సిన అవసరం ఉందని, బా సర ఆలయ పవిత్రము కాపా డుతాం అని,దేశంలోనే గొప్ప ఆలయంగా బాసరను తీర్చిది ద్దుతామని, ఇందు కోసం రూ. 225 కోట్లు నిధులు వెచ్చించి మరింత సుందరంగా అభివృ ద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బాసర నుంచి భద్రాచలం వర కు ఆలయాలను అభివృద్ధి ప రుస్తాం. దేశంలో ఈ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో 3.కో ట్ల 15 లక్షల మంది లబ్ధిదారు లకు ఒక్కొక్కరికి 6 కిలోల చొ ప్పున సన్న బియ్యంను అంది స్తున్న ఏకైక ప్రభుత్వం మాద ని, తాము పాలకులం కాదు.. మీ సేవకులం అంటూ తన ప్ర సంగాన్ని ముగించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పిప్పిరి లో బ హిరంగ సభ నా ఆలోచన కా దు ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు.రూ.1238 కోట్ల విలువైన పనులకు శంకుస్థా పన చేసిన ముఖ్యమంత్రి కి ఆయన కృతజ్ఞతలు తెలిపా రు.అధికారం అంటే హోదా అని అధికారం అంటే పెత్తనం చేయడమే అనే ఆలోచన సీ ఎం రేవంత్ రెడ్డి కి గాని డి ప్యూటీ సీఎం గా నాకు కానీ మా క్యాబినెట్ సభ్యుల ఎవ రికి ఆ ఆలోచన లేదని అన్నా రు.రాష్ట్ర ప్రభుత్వానికి మాన వీయ కోణం ఉందని, అంతరా లు లేని సమాజం నిర్మించాల న్న ఆలోచనతో ప్రపంచంతో మన బిడ్డలు పోటీ పడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిం చాలని సీఎం రేవంత్ రెడ్డి ఆ లోచన చేశారని అన్నారు. ఒ క్కో పాఠశాలను 200 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామ న్నారు. దేశంలోని ఏ రాష్ట్రం లో ఈ తరహా పాఠశాలలు లేవని అన్నారు.ఈ రాష్ట్రంలో పుట్టడం పెరగడం అదృష్టంగా ప్రజలు భావించాలి అన్న రీతి లో పరిపాలన సాగుతుందని అన్నారు. ప్రజలే కేంద్రంగా పా లన సాగాలి ప్రజల ఆలోచన మా విధానం ప్రజల ఆలోచన మా ఎజెండా అని తెలిపారు. కోరి తెచ్చుకున్న తెలంగాణ ప్ర జల చేత పరి పాలించబడాల ని, ఫ్యూడల్స్ ద్వారా కాదని అన్నారు.ప్రజల చేత ప్రజల కొరకు ఏర్పడిన, ప్రజల కోసం ఆలోచన చేసే ప్రభుత్వాన్ని గుండెలో పెట్టుకొని కాపాడు కోవాలని కోరారు.ప్రతి హామీని నెరవేరుస్తున్నాం ప్రజలకు చే రవేస్తున్నాం పైసా పైసా పోగు చేస్తాం ప్రజలకే పంచుతాం అని పేర్కొన్నారు.నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కో సం రాజీవ్ యువ వికాసం, కో టి మంది మహిళలను కోటీ శ్వరులను చేస్తాం అని అన్నా రు.ఇంటి పెద్ద కు అనుకోని ప్ర మాదం జరిగితే భరోసాగా ని లవాలన్న ఆలోచనతో రాష్ట్రం లోని ప్రతి కుటుంబానికి 5 ల క్షల ఇందిరమ్మ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాం అని పే ర్కొన్నారు.రాష్ట్రంలోని ఏ బిడ్డ కాలే కడుపుతో బడికి వెళ్లవ ద్దని భావించిన సీఎం ప్రతిబిడ్డ బడికి రాగానే ఉదయం అ ల్పాహారంతో పాటు రాగి జా వా లేదంటే పాలు ఇవ్వాలని నిర్ణయించాం అన్నారు. అక్షరా న్ని ఆయుధంగా మార్చుకొని తన కుటుంబాన్ని కాదు రా ష్ట్రాన్ని పైకి తెస్తారని విద్య కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి ముఖ్యమంత్రి సి ద్ధంగా ఉ న్నారని స్పష్టం చే శారు.

## అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులు

వెంటనే వారిని ఆదుకోవాలన్న మాజీమంత్రి వేముల

నిజామాబాద్,ఏప్రిల్6(ప్రజాజ్యోతి): అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. వరి, అరటి, మామిడి పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నా.. ఎక్కడా అలాంటి కార్యక్రమాలు లేవని విమర్శించారు. వర్షాలకాలంలో సైతం పంట నష్టం జరిగినా, వివరాలు సేకరించినా ఇంతవరకూ ఒక్క రూపాయి కేటాయించలేదని మండిపడ్డారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలకు నష్టం జరిగినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వడగండ్ల వాన కారణంగా తీవ్రంగా పంట నష్టం జరిగినా, ఇప్పటి వరకు కలెక్టర్ గాని, సంబంధిత అధికారులు గాని స్పందించలేకపోయారని పేర్కొన్నారు. వెంటనే స్పందించి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఇటీవల వడగండ్ల వానకు జిల్లాలోని సాలూరా, ధర్పల్లి, నిజామాబాద్ రూరల్, సిరికొండ, కామారెడ్డి జిల్లా బీర్కూర్ తదితర మండలాల్లో వరి, మక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయి. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. కూరగాయలు దెబ్బతినగా, మామిడి కాయలు రాలిపోయాయి. సాలూరా మండలంలోని ఖాజాపూర్, హున్సా, మందర్న, ధర్పల్లి మండలంలోని ప్రాజెక్టు రామడ్గు, దమ్మన్నపేట్, గోవింద్‌పల్లి, కేశారం, ధర్పల్లి, బెలియతండా, సిరికొండ మండలంలోని తాటిపల్లి, పెద్దవాల్గోట్, పందిమడుగు, కొందూర్, చీమన్‌పల్లి, జినిగ్యాల తదితర గ్రామాల్లో పంటలు దెబ్బతిని రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట కండ్ల ముందే రాలిపోతుంటే ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ఇందల్వాయి రోడ్డు, దమ్మన్నపేట్ రోడ్డులో అడ్డంగా చెట్లు నేలకూలాయి. ధర్పల్లి, సిరికొండ మండలాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడిపోయాయి. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. నిజామాబాద్ రూరల్ మండలంలోని మాధవనగర్‌లో రామసాని కామయ్యకు చెందిన ఐదు గేదెలు విద్యు త్‌షా క్‌తో మృత్యువాత పడ్డాయి. ఈదురుగాలులకు ఓ చెట్టు కూలి విద్యుత్ స్తంభంపై పడింది. దీంతో స్తంభం విరిగి విద్యుత్ తీగలు తెగి ఇంటి వద్ద కట్టేసి ఉంచిన ఐదు గేదెలపై పడడంతో అవి అక్కడికక్కడే మృతిచెందాయి.

## బాసర జ్ఞానసరస్వతి ఆలయ విస్తరణ

మొదటిపేజీ తరువాయి..

అనంతరం.. మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. తర్వాత ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. రూ.225 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని పునరభివృద్ధి చేసేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ రీడెవలప్‌మెంట్ నమూనాలోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసింది. దక్షిణ భారతదేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభాస్యాలకు ఆలవాలమైన క్షేత్రం పునఃనిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్టతమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం.. కోనేరు.. ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు.. కురుక్షేత్ర యుద్ధానంతరం



ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారని ప్రశస్తి. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్టించారనేది స్థల పురాణం.. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది. జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు.. గర్భాలయం, అర్ధ మండపం, రాజగోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు.. వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు. 6 వేల మంది భక్తులకు అన్ని వసతులతో 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్స్‌లు, 200 మంది ఏకకాలంలో కూర్చొని ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల వైశాల్యంతో వంటశాల, భోజన శాలలు, ప్రసాద పంపిణీ కేంద్రం, ఈశాన్య దిక్కున కోనేరు తూర్పు దిక్కున ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా అద్భుతమైన తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో రోడ్ల అభివృద్ధి, దేవాలయం నుంచి ఆవతలి వైపు వెళ్లేందుకు అండర్ పాస్, ఆవతలి వైపున సోలార్ రూఫ్‌టాప్‌తో వాహనాల పార్కింగ్, దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన మొక్కలతో పుష్పవనం పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాంగణం ఆవల హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.. భవిష్యత్‌లో ఆలయం వెనుక భాగం భారీ వృక్షాలతో ఆలరారేలా మొక్కలు నాటనున్నారు.. గోదావరి నది పుష్కరాలు వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభంకానున్నాయి. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలకు బాసర గోదావరి తీరానికి చేరకుంటారు. వారికి అవసరమైన అన్ని వసతులు ప్రస్తుత మాస్టర్‌ఎ÷-లాన్‌లో భాగంగా చేపట్ట నున్నారు. ఏ ఒక్క భక్తుడు ఇబ్బంది పడకుండా అదే సమయంలో ఆలయ సంప్రదాయాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి): ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేళాలో సోమవారం సాయంత్రం మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి బల్కంపేటలోని నేచర్ క్యూర్ హాస్పిటల్‌లో ఈట్ రైట్ మేళాను నిర్వహించారు. ఈట్ రైట్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలతో పలువురు ఫుడ్ వెంటర్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. మి÷-లలెట్లతో తయారు చేసిన ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మి÷-లలెట్స్‌తో తయారు చేసిన ఐస్ క్రీమ్, కాఫీ, తదితర పదార్థాలను మంత్రి రుచి చూసి, తయారీ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. పాలు, పండ్లు, కాయగూరలు, మసాల దినుసులు, చిరుధాన్యాలు, టీ పౌడర్ , పప్పు దినుసుల్లో కల్తీని ఎలా గుర్తించాలో తెలుపుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆహార పదార్థాల్లో జరిగిన కల్తీని ఎలా గుర్తించాలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సైంటిస్టులు మంత్రికి వివరించారు. ఆయా పద్ధతులను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారికి అవగాహన కలిగేలా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్ప పువ్వుతో లడ్డులు, ఇతర ఆహార పదార్థాలను తయారు చేసి.. సక్సెస్‌ఫుల్‌గా బిజినెస్ రన్ చేస్తున్న మహిళా సంఘం సభ్యురాలిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. స్టాళ్ల సందర్శన అనంతరం జరిగిన సభలో స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు మంత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ, ఆహార నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న పలు హోటళ్లు, రెస్టారెంట్ల ప్రతినిధులకు హైజీన్ సర్టిఫికెట్లను మంత్రి అందజేశారు. ఫుడ్ సేఫ్టీ – న్యూట్రీషియస్ ఫుడ్ ట్రైనింగ్‌లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏం తినాలో, ఎంత తినాలో తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, మనం తింటున్న ఆహార నాణ్యత గురించి తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం అని పేర్కొన్నారు. 'మంచి ఆహారపు అలవాట్ల గురించి, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల గురించి తెలుసుకోవడానికి ఈట్ రైట్ మేళా వంటి కార్యక్రమాలు ఇందుకు ఎంతో దోహదపడుతాయి. ఆరోగ్యం బాగున్నప్పుడే, జీవితం ఆనందంగా ఉంటుందన్న విషయాన్ని బిజీ లైఫ్‌లో పడి మనం మర్చిపోతున్నాం. డబ్బు, ఉద్యోగం, సౌకర్యాలు అన్నీ ఉన్నా? ఆరోగ్యం లేకపోతే వాటికి విలువ ఉండదు. ఇటీవలి కాలంలో మన ఆహారపు అలవాట్లు మారిపోయాయి. బయట ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం పెరిగింది. దీంతో పాటు, శారీరక శ్రమ, ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోయింది. ఇది ఆందోళన కలిగించే విషయం. రోజూ కనీసం 30 నిమిషాలైనా వ్యాయామం చేయడం చాలా అవసరం. వాకింగ్, యోగా, గేమ్స్... ఏదైనా ఒకటి మన నిత్య జీవితంలో భాగం కావాలి. శరీరం కదిలితేనే ఆరోగ్యం బాగుంటుంది. శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు.. మానసిక ప్రశాంతత కూడా అంతే ముఖ్యమైనది. ఈ రోజుల్లో ఒత్తిడి, ఆందోళన ఎక్కువవుతున్నాయి.

## హామీలను అమలు చేసిన ఘనత మాది

మొదటిపేజీ తరువాయి..

మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు. పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ.1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ.22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ఇన్ని పథకాలు, హామీలు ఎలా అమలు చేయగలుగు తున్నారని ఇతర రాష్ట్రాల నేతలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా ప్రజలు భావించే పరిస్థితులు ఉండాలని భావించాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ.5 లక్షలతో ఇందిరమ్మ బీమా పథకం తీసుకొచ్చాం. రైతు కుటుంబాల నుంచి వచ్చిన మాకు పేదల కష్టాలు, అవసరాలు తెలుసు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967